23.9.1994 శుక్రవారం, 12 పేజీలు సంపుటి: 66, సంచిక: 37, విడిప్రతి 2.00రు


Phone : 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

ఫిరాయింపుల అరాచకం!

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడ్తున్న కొద్దీ పార్టీ ఫిరాయింపుల జోరు పెరిగింది. ఒక పార్టీ నుంచి మరొక పార్టీ లోకి పిల్లి మొగ్గలేస్తున్న ఆయా రామ్ గయారామ్‌లతో స్థానికంగా కొత్త చిక్కు లేర్పడుతున్నాయి. నిన్నటి దాకా ఒక పార్టీలో వుండి మరొక పార్టీ పై కత్తులు నూరిన వ్యక్తి హఠాత్తుగా ప్రత్యర్థి పార్టీలోకి ఫిరాయించటన్నా స్థానికంగా ఉభయ పార్టీల కార్యకర్తలూ జీర్ణించు కోలేక పోతున్నారు. పార్టీ ఫిరాయిస్తున్న వ్యక్తులు వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు లభిస్తుందను



హామీ మేరకే రాజకీయ మొగ్గలేస్తున్నారు. దీనివల్ల అప్పటి దాకా టిక్కెట్టు ఆశిస్తున్న ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి హఠాత్తుగా యుద్ధం ప్రకటిస్తున్నాడు. దీని ప్రభావం వచ్చే ఎన్నికల పై తీవ్రంగా వుంటుందని తెలిసిన ప్పటికీ కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలు మాత్రం ఫిరాయింపులకు పెద్ద పీట వేసి అరాచకానికి బీజాలేస్తున్నాయి.

ప్రకాశం జిల్లా మార్టూరు నియోజక వర్గంలో తెలుగు దేశం ఎమ్మెల్యేకు, అక్కడి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి హనుమంత రావుకు ఉప్పు, నిప్పులా ఉండేది. గొట్టిపాటి కుటుంబ సభ్యుల హత్య కేసులో కరణం బలరామ్ ప్రధాన నిందితుడుగా కింది స్థాయి కోర్టులో శిక్ష పడింది. అయితే పై కోర్టులో అది నిలువ లేదనుకోండి. మొత్తం మీద వీరిద్దరికీ ఎదుట పడితే గొంతుకలు కత్తిరించుకునే స్థాయిలో కక్షలు కార్పణ్యాలున్నాయి. ఇవి నాయకులకు మాత్రమే పరిమితం కాలేదు. కార్యకర్తల్లో కూడా ఒకరంటే ఒకరికి చెప్పలేనంత ద్వేషం - కసి వున్నాయి. అటువంటిది ఇప్పుడు వున్న పళంగా కరణం బలరామ్ దేశాన్ని వదలి కాంగ్రెస్ పంచన చేరారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా టిక్కెట్టు ఇస్తామని సాక్షాత్తు ఏఐసిసి అధ్యక్షుడు, ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహ రావు అభయం ఇచ్చారు. కరణం కాంగ్రెస్ ప్రవేశం స్థానిక కాంగ్రెస్ వారికి ఏ మాత్రం నచ్చడం లేదు. నిన్న మొన్నటి దాకా డౌన్, డౌన్ అన్న వ్యక్తికి ఈ రోజు జేజేలు పలకడం ఎలా కుదురు తుందని వారంటున్నారు. అలాగే కరణంతో పాటు దేశంలో వున్న మెజారిటీ కార్యకర్తలు కాంగ్రెస్‌కు రావడానికి నిరాకరించారు. ఇదిట్లా వుంటే కమ్మ, రెడ్ల కులస్తుల కలగా పులగంగా వున్న ప్రకాశం జిల్లాలో

కొరవ 10 పేజీలో

మజ్జి మరణం

రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు శ్రీ మజ్జి తులసీ దాస 20 తేది మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు



కాంగ్రెస్ రాజకీయాలలో పాత తరం నాయకుడు శ్రీ తులసీ దాస్, సమితి అధ్యక్షుడుగా రాజకీయ జీవితం ప్రారంభించి, గౌతు లచ్చన్న వంటి ఉద్ధండుడ్ని ఓడించడం ద్వారా అసెంబ్లీలో ప్రవేశించి, ఆ తర్వాత చాలా కాలం తెరమరుగై, ప్రధాని శ్రీ పి.వి. నరసింహ రావు ప్రోత్సాహంతో ఇటీవలే రాజకీయ పునః ప్రవేశం చేశారు.

కొరవ 10 పేజీలో

అమెరికా ఆంధ్రులలోనే తెలుగుతనం భద్రంగా వుంది!

(గతవారం కొరవ)

ముప్పయ్యేళ్లపాటు అమెరికాలో వున్నా, ఆంధ్రులలో మన సంస్కృతి, సాంప్రదాయాలు, మత ఆచారాల పట్ల మక్కువ ఏ మాత్రం లోపించడం లేదు. ఆంధ్ర దేశంలో కంటే అమెరికాలోనే తెలుగుతనం భద్రంగా వుందా అన్పిస్తుంది. పాతిక ముప్పయి తెలుగు కుటుంబాలను నేను కలిశాను; నా పర్యటనంతా వారి ఇళ్లలోనే

అమెరికా అనుభవాలు

గడిపాను. వారి సాహచర్యంలో ఇంటికి, దేశానికి దూరంగా వున్నామన్న లోపం కన్పించలేదంటేనే, అక్కడి మన వారి జీవనశైలి అర్థంచేసుకోవచ్చు.

ప్రతి తెలుగింటిలో మన పండుగలు పబ్బాలు క్రమం తప్పకుండా సంబరంగా జరిగిపోతున్నాయి. అధికభాగం ఇళ్లలో పూజ గదులున్నాయి. ఉద్యోగరీత్యా, బయట తిరిగేందుకు సౌలభ్యం దృష్ట్యా మన ఆడపడచులు రకరకాల దుస్తులు వేసుకున్నా, ఇంట్లో వున్నంతసేపూ; పదిమంది కలిసే పార్టీలలో శుభ్రంగా చీర, బొట్టు ధరించి పదహారణాల తెలుగు గృహిణుల వలె కన్పిస్తారు. మదపప్పు, పచ్చడినుంచి, చేపల పులుసు వరకు అన్నీ మన కూరలే! ఎంతో సంపద గల్గిన కుటుంబాలలో కూడా ఆడవారు స్వయంగా వంట చేయడం; మన రుచులు, వంటకాలు భద్రంగా కాపాడటం అక్కడే చూస్తాం! ఎవరూ వంట మనుషులపై ఆధారపడరు; హోటళ్ల తిండిపై మోజులేదు. పిల్లలు తెలుగు మర్చిపోయారు కాని, అందరి ఇళ్లలో స్వచ్ఛమైన తెలుగు లోనే మాట్లాడుతారు. తెలుగు పత్రికలు చదువుతారు. తెలుగు సంఘం సమావేశాలకు తరచూ హాజరవుతారు. తెలుగు సినిమా పాటల క్యాసెట్‌లేని కారు లేదంటే అతిశయోక్తి కాదు. తెలుగు సినిమా వీడియో క్యాసెట్లు ఎప్పటి కప్పుడు వచ్చేస్తున్నాయి. చాలా కుటుంబాలవారు తమ పిల్లల పెళ్ళిళ్లు అక్కడే జరిపించేస్తున్నారు. పెళ్ళి తంతు శాస్త్రయుక్తంగా వుంటుంది. ఏమాత్రం లోపం రాదు. కులాలు, శాఖలు పట్టింపులు దండిగా వున్నాయి. అభినందించ దగిన విషయమేమిటంటే, అమెరికాలోనే సంబంధాలు కుదుర్చుకొని, అక్కడే పెళ్ళిళ్లు జరిపే పక్షంలో వరకట్నాల ప్రసక్తి రాదు. ఏ కులమైనా అంతే. బ్రాహ్మణుల ఇళ్లలో వెజిటేరియన్ మాత్రమే కన్పిస్తుంది. ఆంధ్రనుంచి వచ్చి పోయే అతిథులను అత్యంత ఆప్యాయంగా, ఆదరంగా చూస్తారు. అతిథి మర్యాదలకు వారిచ్చే విలువ, ఇక్కడ మనం ఇవ్వం; ఇవ్వలేము కూడా! అట్లాంటా నగరంలో నెల్లూరు జిల్లా లింగసముద్రంకు చెందిన కె.

కొరవ 8 పేజీలో

అమెరికాలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న పంట కూర్పిడి యంత్రం!

పెన్నలో నీళ్లు కొంచెమే-పొదుపుగా వాడుకోండి!

సోమశిల రిజర్వాయరులో ప్రస్తుతం వున్న 5.5 టి.ఎం.సిల నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఆ విధంగా వాడుకొంటే ఆయకట్టు భూములకు అక్టోబర్ 15 వరకు సరిపోతాయని నీటి పారుదల శాఖ ఎస్.ఇ. శ్రీ బి. రాఘవేంద్రరావు తెలియ జేస్తున్నారు. జూలై, ఆగష్టు నెలల్లో జలాశయంలోకి ఏమాత్రం నీరు రాక పోవడంవల్ల నీటి ఎద్దడి ఏర్పడింది. అందువల్ల ఆలస్యంగా 21 తేది నుండి పైడేరు కాలువకు నీరు వదలినటు, సంగం ఆనకట్ట దగ్గర ప్రస్తుతం 1510 క్యూసెక్కుల నీరు వున్నట్లు చెప్పారు. వీటిలో 200 క్యూసెక్కుల నీరు కావలి కాలువకు పోను మిగతా నీరు సంగం, నెల్లూరు డెల్టాలకు సరఫరా చేస్తారట. శ్రీశైలం రిజర్వాయరు నుండి రోజుకు 1500 క్యూసెక్కుల నీరు చొప్పున 15 రోజుల పాటు సరఫరాకు ఏర్పాటు చేసివున్నారట. దీన్ని మరింత పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతూ; రైతులు భయపడాల్సిన అవసరం లేదని; అయితే నీటిని పొదుపుగా వాడుకోవాలని అంటున్నారు ఎస్.ఇ గారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు నెల్లూరు సర్కిల్ ఆఫీసులో కంట్రోలు రూం ఏర్పాటు చేసినట్లు చెబుతూ రైతులు దాన్ని వుపయోగించుకోమంటున్నారు.

మొట్టి అప్పులు దండినా రైతులు పూలతో ముంచెత్తారు

ఏడు దేశాల్లో సహకార వ్యవస్థ పనిచేస్తున్న తీరు తెన్నులను పరిశీలించేందుకు వెళ్లిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి తన నెల రోజుల పర్యటన జయప్రదం గావించుకొని స్వదేశానికి తిరిగొచ్చిన సందర్భంగా 18 తేది బ్యాంక్ ఆవరణలో పెద్ద ఎత్తున అభినందన సభ జరిగింది.

బయలు దేరేముందు ఎంత ఘనంగా సన్మాన సత్కార లందుకున్నారో, తిరిగొచ్చాక కూడా అంతే హార్దిక స్వాగతం అందుకోగలగడం రామచంద్రా రెడ్డి అదృష్టం. మాజీ స్పీకర్ శ్రీ దొడ్ల [illegible]రెడ్డి చాలా రోజుల తరువాత పబ్లిక్ మీటింగ్‌లో కనపడడంతోపాటు సభాధ్యక్షుడిగా వ్యవహరించారు. రుణాల వసూళ్లలో రామచంద్రారెడ్డి గారు కాఠిన్యం చూపినా, మంజూరు చేయడంలో

వేమారెడ్డికి హార్దిక సత్కారం!

వుదారంగా వ్యవహరించ బట్టే పెద్ద సంఖ్యలో రైతులు సభకు వచ్చి పూలమాలలతో ముంచెత్తి తమ అభిమానం చూపారు.

వేమారెడ్డి రామచంద్రారెడ్డి స్వదేశీ, విదేశీ, సహకార రంగ విశేషాలను తన సుదీర్ఘ ప్రసంగంలో వివరించారు. విదేశాల్లో సహకార రంగం ఎంతో అభివృద్ధి సాధించి వుంది; రెండు వందల సంవత్సరాలు గడచినా మనం ఆ దేశాల స్థాయికి చేరుకోలేం. రుణాలు వసూలు చేయడంలో విదేశాల్లో పద్ధతులే వేరు. రుణగ్రస్తులు బ్యాంకుకు వచ్చి చెల్లించి పోతారు. ఇక్కడ పోలీసులను తీసుకొనిపోయి బలవంతం చేయనిదే వసూలు కావడం లేదన్నారాయన. అక్కడ రైస్‌జామ్ బ్యాంకు 600 కోట్ల మేరకు రుణాలు యిచ్చివుంది. కాని ఆ బ్యాంకులో పనిచేసేది ఎనిమిది మందే. అదే మనదేశంలో కోటి రూపాయల మేర రుణం ఇచ్చే బ్యాంకులో కనీసం పందమంది పనిచేస్తారని చెప్పారు. విదేశాల్లో సహకార వ్యవస్థలో ప్రభుత్వ పెత్తనం లేకపోవడం వల్ల బాగా అభివృద్ధి చెందిందంటూ; మన జిల్లాలో గ్రూపు రాజకీయాలెక్కువ. రుణాలు చెల్లించని రైతులకు ఎమ్మెల్యే[illegible] మంత్రులు [illegible] వుంటారు [illegible] నాశనమై పోతున్న[illegible] ఆవేదన వ్యక్తం చేశారు.

నెల్లూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు డిపాజిట్లను మించిసహకార బ్యాంకు సేకరించడం వేమారెడ్డి రామచంద్రారెడ్డి సాధించిన

కొరవ 7 పేజీలో

జిల్లా వార్తలు

10 మండలాలకు తాలూకా స్థాయి

జిల్లాలోని పది మండలాలను ప్రభుత్వం తాలూకా స్థాయి మండలాలుగా గుర్తించింది. అల్లూరు, బుచ్చి, విడవలూరు, ముత్తుకూరు, కలిగిరి, తడ, ఓజిలి, కోట, సంగం, కలువాయి ఈ జాబితాలో వున్నాయి. ఈ మండలాల్లో ఇక నుండి తహసిల్దార్ క్యాడర్ వున్న వారిని ఎమ్మార్వోలుగా నియమిస్తారు. ఇటీవల జిల్లాలో 13 మంది డిప్యూటీ తహసిల్దార్లు ప్రమోషన్ పొంది తహసిల్దార్లు అయినట్లు జిల్లా కలెక్టర్ ఎం. సాంబశివ రావు చెప్పారు.

వెంకటగిరి పోలేరమ్మ జాతర

వెంకటగిరిలో గ్రామ దేవత 'పోలేరమ్మ జాతర' ఈ నెల 28, 29 తేదిలలో జరుగనున్నది. పెత్తనం దేవాదాయ ధర్మాదాయ శాఖదైనా, రాజాల కుటుంబం ఇటీవల ఏర్పాటైన శాంతి కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నది. జంతు బలులను, మద్య పానాన్ని ఈసారి లేకుండా చేయాలని కమిటీ తీర్మానించింది. కాని ఇది జరిగే పనా చెప్పండి? రాజాల ఆధ్వర్యంలో జాతర జరుగు తున్నప్పుడు పోలేరమ్మ కళ కళ లాడేది. గత సంవత్సరం నుండి ఉత్సవం వెల వెల బోతూంది. ఈసారి జాతరలో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి పాల్గొన నున్నట్లు తెలిసింది.

కావలిలో బెజవాడ శత జయంతుత్సవాలు

ప్రముఖ పార్లమెంటేరియన్, జస్టిస్ పార్టీ జిల్లా నాయకుడు కీర్తి శేషులు బెజవాడ రామచంద్రా రెడ్డి శత జయంతుత్సవాలు అక్టోబర్ 30 తేది కావలిలో నిర్వహించ నున్నారు. దీని కోసం 14 తేది జరిగిన సన్నాహక సమావేశంలో దీపాల రాధాకృష్ణమూర్తిని కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు. 30 తేది జరిగే సభలో సాహితీ వేత్త డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, రావిపాటి మహానంద పాల్గొంటారు. కార్యక్రమ నిర్వాహక కమిటీలో డి. రామచంద్రా రెడ్డి, డి. కోదండ రామరెడ్డి, ఎస్.వి. రమణయ్య, కె. రామ్మోహన రావు, కె. రామ్మూర్తి, వి.వి. నరసింహాచారి ప్రభృతులున్నారు.

కొరవ 11 పేజీలో

మద్య నిషేధోద్యమం

రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం కోరుతూ ఉద్యమం ప్రారంభ మైంది. అది ఇంకా ఒక ఉద్యమ రూపం సంతరించు కోకపోయినా, అక్కడక్కడా ఊరేగింపులు, ప్రదర్శనలు, నిరాహారదీక్షలు జరుగు తున్నాయి. 'ఈనాడు' రామోజీరావు వంటి రాజకీయేతర వ్యక్తులు దీనికి సారథ్యం వహించడం విశేషం. నెల్లూరులో ప్రారంభమైన సారా బహిష్కరణో ద్యమం విజయ వంతం కావడంతో, ఆ స్ఫూర్తితో దీన్ని ప్రారంభించారు. ఇదీ రాష్ట్రంలోని అన్ని నగరాల లోకంటె నెల్లూరులోనే అధిక ప్రాచుర్యం పొందు తుండడం సంతోష దాయకం.

అయితే సారా ఉద్యమం వలె, సంపూర్ణ మద్య నిషేధో ద్యమం విజయ వంతమయ్యే అవకాశం వుందా? సందేహమే! సమాజంలో క్రింది తరగతుల వారు, పనీ పాటల పై ఆధార పడే కార్మికులు, కూలీ జనాన్ని వ్యసన పరులుగా మార్చిన మహమ్మారి సారాయి. ప్రభుత్వాలు ఆదాయం పెంచు కొనేందుకు సారా అమ్మకాలను ప్రోత్సహించే పరిస్థితులు ఏర్పడడంతో దారి డొంకలు లేని పల్లెటూళ్లలో సైతం అంగళ్లు వెలిసి, ప్రతి ఇంటా సారా ఒక సమస్యగా పరిణ మించింది. ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా పతనమై పోయాయి, చితికి పోయాయి. సంపాద నంతా సారాకు తగలేసి ఆలు బిడ్డలను ఆకలి మంటలతో అల్లాడింప జేసే విచారకర సన్నివేశాలు ఎల్లెడలా ప్రత్యక్ష మైనాయి. ఆ దుర్భర, దుస్సహ పరిస్థితుల నుంచి మహిళలలో జనించిన కడుపు మంటే దావాగ్నిగా మారి సారా ఉద్యమాన్ని ఇంటింటా, వూరూరా వ్యాపింప జేసింది. ఏ రాజకీయ పార్టీ ప్రత్యక్ష ప్రమేయం లేకుండానే జనం కదలి వచ్చి ప్రభుత్వ మెడలు వంచారు. సారాను రాష్ట్రంలో నిషేధింప జేశారు.

దానికి, సంపూర్ణ మద్య నిషేధానికి చాలా తేడా ఉన్నాయి. సారా వ్యసన పరులు, చవకగా లభించే చీప్ లిక్కర్ అందు బాటులో వుండడంతో పెద్దగా ఇబ్బంది పడడం లేదు. ఇంటి ప్రక్కనే, వీధి మొగదాలనే సారా అంగడి వుండడం వల్ల అలు ఆకర్షింప బడి, దాన్నే అలవాటుగా నేర్చుకొనే పరిస్థితులలో వుండిన వారు పూర్తిగా సారా త్రాగడం మాని వేయగల్గారు. కాని సంపూర్ణ మద్య నిషేధం విధిస్తే ఆ వ్యసనానికి లోబడిన వారు ఒక్కసారిగా మానలేక కల్తీ సారాకు, స్పిరిట్ వంటి విషతుల్య పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం వుంది. సారా పానం కంటె, దాని వల్ల కల్గే కీడు ఆందోళన కరమైనది. విస్కీ, బ్రాందీ వంటి మద్యాలకు బానిసలైన వారు సమాజంలో ఉన్నత స్థానాలలో వున్నవారు. చదువు, సంస్కారం కల్గిన వారు. పై పెచ్చు ఇటీవలి కాలంలో లిక్కర్ సేవనం ఒక సోషల్ స్టేటస్‌గా పరిగణ నౌతున్నది. మామూలు మధ్య తరగతి కుటుంబీకుల నుంచి, అగ్రశ్రేణి వర్గాల వరకు విందులు, వినోదాలలో విస్కీని తప్పని సరిగా సేవించడం ఫ్యాషనై పోయింది. వ్యాపార ప్రపంచంలో దీనికున్న ప్రాధాన్యత ఎనలేనిది. భారతీయ సాంస్కృతిక, మత, చారిత్రక పరిస్థితుల దృష్ట్యా, మన దేశంలో విస్కీ, బ్రాందీల పట్ల చులకన భావం, ఏహ్య భావం వున్నాయి కాని, పాశ్చాత్య సమాజాలలో దానికి గౌరవ ప్రద స్థానం వుంది. అతిగా అదుపు తప్పితే తప్పు. మద్య పానాన్ని వారెవ్వరూ తప్పుగా భావించరు.

ఈ పరిస్థితులలో ఒక్కసారిగా మద్య పానాన్ని సమాజం నుంచి నిర్మూలించడం సాధ్యమా? కేవలం నిషేధాల వల్ల అది మాయ మౌతుందా? ఇంకొక ప్రక్క, సారా వల్ల ఆర్థికంగా సామాజికంగా తమ కుటుంబాల పతనాన్ని చూసి ఓర్పు కోలేని మహిళలు ఆది పరాశక్తుల వలె విజృంభించి, ఉద్యమం నడిపారు. కానీ విస్కీ, బ్రాందీల వల్ల నష్టపోతున్న మధ్య తరగతి, ఉన్నత శ్రేణి మహిళలు అంత స్వేచ్ఛగా వీధుల్లోకి వచ్చి నిరసనోద్యమం నడప గలరా? సాంఘిక వాతావరణం అందుకు అనుకూ లిస్తుందా? ఇవన్నీ చర్చించ వలసిన, ఆలోచించ వలసిన విషయాలే!

అయితే మద్యపాన దుష్ఫలితాల పట్ల ప్రజలలో అవగాహన, చైతన్యం కల్గించడంలో ఈ ఉద్యమం ఇప్పటికే సఫలీ కృతమైంది. కాంగ్రెస్, తెలుగు దేశం వంటి ప్రధాన రాజకీయ పార్టీలే మద్యం వ్యాపారంలో వున్న వారికి రానున్న శాసన సభ ఎన్నికలలో టికెట్లు ఇవ్వడం కష్ట సాధ్య మన్నట్లు ప్రకటనలు చేస్తున్నాయి. త్రాగే వారికి ఓట్లేయ వద్దన్న ప్రచారం జరుగు తున్నది.

సంపూర్ణ మద్య పానాన్ని అక్టోబరు 2 తేది నుంచి నిషేధించా లన్నది కేవలం రాజకీయ పరమైన, తొందర పాటు నినాదం. సమాజంలో పరివర్తన రాకుండా, త్రాగు బోతులలో మార్పు రాకుండా, విస్కీ, బ్రాందీలను మార్కెట్ నుంచి అదృశ్యం చేస్తే, దొంగ వ్యాపారులు, స్మగ్లర్లు పెరిగి పోతారు. కల్తీ సరకు విచ్చలవిడిగా అమ్ము డౌతుంది. అది ఎవరికీ క్షేమం కాదు. ఎన్నికలు దగ్గరలో వున్నాయి కాబట్టి ఎన్టీఆర్ వంటి ప్రతిపక్ష నేతలు రాజకీయ స్వార్థంతో అలజడి రేపి ప్రభుత్వం మెడలు వంచి నిషేధం ప్రకటింప జేయవచ్చు. కానీ దానివల్ల ఎవరికి మేలు? ఇప్పటికీ సారా నిషేధం అన్ని జిల్లాలలో సమర్థ వంతంగా అమలు జరగడం లేదు. రాయల సీమ, తెలంగాణా జిల్లాలలో నాటు సారా విచ్చల విడిగా ప్రవహిస్తున్నది. కల్తీసారా మృతుల సంఘటనలు అప్పుడప్పుడు వినిపిస్తున్నాయి. కల్తీ సారాను నిరోధించే యంత్రాంగం ప్రభుత్వం [illegible] లేదు. సారా [illegible] ప్రకటన [illegible] వరకు ఆర్భాటంగా ఉద్యమం నడిపిన వారు ఆ తర్వాత అదృశ్యమై పోయారు. ఆచరణలో దాన్ని విజయ వంతం చేయటానికి ఉద్యమ కారులు ప్రభుత్వంతో సహకరించడం లేదు. వ్యసన పరులలో పరివర్తన తేవడానికి ఏ కార్యక్రమమూ చేపట్టడం లేదు.

కేవలం ప్రచారం కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం మద్య పాన నిషేధం కోరితే నష్ట పోయేది ప్రజలే! ఉద్యమ నిర్వాహకులు ఈ వాస్తవం గుర్తుంచుకొని, వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకొని మరి తమ ఉద్యమ ప్రణాళికలు రూపొందించు కోవాలి.

జమీన్‌రైతు

15-9-1944

సంపుటి : 8 వెల : 0-1-6

చచ్చినవారికి జీవంపోసే రష్యాడాక్టర్

మరణించిన కొన్ని నిముషాల అనంతరం, మరణించిన వ్యక్తికి పునర్జన్మ లభింపజేయగల కొత్తరకం చికిత్సను రష్యా [illegible] కనిపెట్టారు. 51 ప్రయోగాలలో 12 ఫలించాయి. [illegible] చెరు. మానవలోకము అమరలోకం కానున్నదన్న మాట:

నెల్లూరు పెన్నానది ఆనకట్ట మీద ప్రమాదం

9మంది స్త్రీలు రక్షింపబడ్డారు. ఒక స్త్రీ కొట్టుకొని పోయింది.

3 గం.లు బ్రతికివున్నా - ఎందరు ప్రయత్నించినా ఒకా మెను రక్షించలేక పోయినారు.

19తేది సాయంత్రం ఏటికి నీళ్లు వచ్చినవి. 7 గంటల ప్రాంతం ప్రొద్దుకూకేటప్పుడు ఏటికవతల నుండి ఆనకట్టమీద 10 మంది స్త్రీలు దిగినారు. అందులో 9 మంది నెల్లూరువారు. [illegible] అమ్మేవారు [illegible]. ఒక ఆమె మాత్రం [illegible] ముదురుకాపులు, పెళ్లిలేక [illegible] అనే ఆమె. 9 మంది [illegible] ఒడ్డుకు సమీపంలో [illegible] నడుస్తూ పడి క్రిందకు [illegible] కొట్టుకొని [illegible] 9 మందిని రక్షించారు. [illegible] మాత్రం ఆనకట్ట మధ్యభాగంలో పడి క్రిందకు కొట్టుకొనిపోయి మధ్యలో ఒక [illegible] చేరింది. [illegible] అందరూ చూస్తూ నిలుచున్నారు. ఇంతలో [illegible]

50 [illegible] ఈవారం

[illegible] సుబ్బారెడ్డిగారు [illegible] వారు చూచి [illegible] పడవలవాండ్లను పిలుచుకొని రెండు పడవలు, ఒక ఎన్నె పోటు నీళ్లలో [illegible] రెండుమూడు గంటలు తంటాలు పడ్డారు. కాని ఆనకట్ట క్రిందిభాగంలో మధ్యప్రదేశంలో కావడంవల్ల నీటివేగానికి పడవలు సమీపించలేక రైల్వే బ్రిడ్జివరకు కొట్టుకొని పోయినవి. [illegible] [illegible] రెడ్డిగారు [illegible] నిలబెట్టి [illegible] లైట్లుతెచ్చి ఎంత ప్రయత్నించినా లాభంలేక పోయింది. రెండుమాటు పడవలు అపమాహానికి పోయినప్పుడు అర్ధరాత్రం [illegible] లేదట. కొంచెం 8 పేజిలో

డబ్బు ప్రమేయం పెరిగితే ప్రజాస్వామ్యానికి ఉనికేదీ!

[illegible] ప్రధాన అధికారి [illegible] శేషన్ వర్గాలు, వేషాలు కొన్ని [illegible] నుండవచ్చు. కాని [illegible] అభిప్రాయాలు మాత్రం [illegible] వుంటాయి. డిశెంబరులో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అభ్యర్థులు [illegible] పరిశీలించేందుకు [illegible] అధికారులను [illegible] ప్రకటించడం సంచలన నిర్ణయం. రాజకీయ వాదులకు వెన్నులో చలి పుట్టించి వుంటుంది శేషన్ ప్రకటన. రాజకీయాల్లో డబ్బు ప్రమేయం ఎక్కువై పోయి ప్రజాస్వామ్య ప్రక్రియ కుంటి నడక నడుస్తున్నది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు డబ్బు ఒక్కటే ప్రాతిపదికగా మారిన ఈ రోజుల్లో శేషన్ తలనొప్పిని తట్టుకోలేకైనా రాజకీయ పార్టీల వారు ప్రజల్లో [illegible] గల వారికి [illegible] [illegible] విలువ పెరుగుతుంది.

నెల్లూరు -గుణుపాటి వేణుగోపాల్

ఎన్టీఆర్ ఉన్మాద ప్రేలాపనలు

[illegible] ముదిరి కొద్దీ ఎన్టీఆర్ ఉన్మాద ప్రేలాపనలు ఎక్కువై పోతున్నాయి. ఇటీవల ఒక పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వారిని కుక్కలుగా సంబోధించడం ఆయన గారి నీచ సంస్కారానికి నిదర్శనం. కాంగ్రెస్ లోంచి తెలుగు దేశంలో చేరిన వారంతా కుక్కలేనా! అయితే ఎన్టీఆర్ గారి అల్లుడు చంద్రబాబు నాయుడు కూడా ఆ కోవలోని వాడే కదా? ప్రజాస్వామ్యం గూర్చి గంటల తరబడి గొంతు చించుకొనే ఎన్టీఆర్

జనవాణి

పార్టీలో అసలు ప్రజాస్వామ్యం వుందా? అత్తా, అల్లుళ్లు తప్ప పార్టీలో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులను ఎవరైనా గౌరవిస్తున్నారనేది ఆ పార్టీలోని వారే చెప్పాలి. అక్రమ [illegible] మాట్లాడిన [illegible] వల్లించి [illegible] ప్రతి బోస్టుకు అల్లుడు గారితో కలిసి రేట్లు నిర్ణయించిన మహానుభావుడు అయనే కదా? ఎన్టీఆర్ నేత నీతులు చెప్పించు [illegible] [illegible] ప్రతిష్ట పెంచి ముందుకు సాగి పోతున్నారు.

నెల్లూరు -ఆర్.వి. రామారావు

విదేశీ పత్రికలు మనకొద్దు!

ప్రజలకు ప్రభుత్వానికి వారధి వంటివి పత్రికలు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో మన దేశ పత్రికలు నిర్వహించిన పాత్ర వర్ణనకు అక్షరాలు చాలవు. నేటికి స్వదేశీ పత్రికలు దేశ ప్రజల కష్ట నష్టాలను, నాయకుల నిజ స్వరూపాలను బట్ట బయలు చేస్తూ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా వున్నాయి. జాతీయ ప్రయోజనాలు ఆశిస్తూ బోఫోర్స్, షేర్ల స్కాం వంటి కుంభకోణాలను వెలికి తీసిన మన దేశ పత్రికలు విదేశీ పత్రికలకు ఏ మాత్రం తీసి పోవు. మన దేశ నాయకులు కొంత మంది విదేశీ పత్రికల్ని మన దేశంలోకి [illegible] ప్రయత్నిస్తుండడం [illegible] ఈ విదేశీ పత్రికల ప్రవేశం [illegible] విరుద్ధం. [illegible] భిన్నం [illegible] కొందంతలు [illegible] దేశ భద్రతకు [illegible] కలిగించే ప్రమాద ముంది. [illegible] వుండే [illegible] సంస్థలు [illegible] కొంత 10వ పేజిలో

"బ్రాహ్మణులు కేక పెడితే ప్రభుత్వాలే కదుల్తాయి"

జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమన్వయ సమితి ఆధ్వర్యంలో 17, 18 తేదుల్లో ఆంధ్రసభలో బ్రాహ్మణ మహాసభలు జయప్రదంగా జరిగాయి. మనస్ఫూర్తిగా ఇద్దరు బ్రాహ్మణులు సహచర్యం చేయరనే అపప్రథనే పటాపంచలు చేస్తూ భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. 18తేది జరిగిన సమావేశానికి ఎమ్పీ శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నేను కాంగ్రెస్ ఎం.పిగా ఈ సమావేశానికి హాజరు కాలేదు; ఒక బ్రాహ్మణుడిగా వచ్చాను. ఎవరు ఏమన్నా బ్రాహ్మణులు మేధావులు; అందుకు ప్రధాని పి.వి. నరసింహారావే సాక్ష్యమన్నారు. మైనారిటీ ప్రభుత్వంగా అధికారంలో వున్నదాన్ని మెజారిటీ ప్రభుత్వంగా తెచ్చి కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేదని నిరూపించడమే గాకుండా, పలు సమస్యలు పరిష్కరించి ప్రపంచమంతా మేధావిగా కీర్తింపబడినట్లు చెప్పారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, ఆంధ్ర రాష్ట్ర అవతరణలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో వుందన్నారు. మద్రాసులో సైమన్ కమీషన్‌కు గుండె చూపించిన టంగుటూరు ప్రకాశం పంతులు, బాల్య వివాహాలను నిరోధించి వితంతు వివాహాలను ప్రోత్సహించిన వీరేశలింగం పంతులు, గురుజాడ అప్పారావు, భోగరాజు సీతారామయ్య వంటి మహాను భావులంతా బ్రాహ్మణులేనని గుర్తుచేశారు. కాని ప్రస్తుత సమాజం బ్రాహ్మణులను అణగ ద్రొక్కుతున్నదని ద్రోణంరాజు ఆవేదన వ్యక్తపరిచారు. కులం ప్రాతిపదికన గాక జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కావాలంటూ; జ్ఞానం, కలం రెండూ వున్న బ్రాహ్మణుడి కేక వినిపించిననాడు ప్రభుత్వాలే కదులుతాయన్నారు.

సంఘం రాష్ట్ర సమాఖ్య అధ్యక్షుడు వడ్లమూడి ఉమా మహేశ్వరరావు కొన్ని తీర్మానాలు ప్రతిపాదించారు. ఆర్థిక పరంగా సంవత్సరానికి 12వేలు ఆదాయం మించని బ్రాహ్మణ కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా వెనుకబడిన ఇతరకులాలకు కల్పించే సౌకర్యాలు అన్నీ కల్పించాలని కోరారు. కులం పేరుతో దూషించేవారిని శిక్షించాలని. దేవాలయాల నిర్వహణ బాధ్యతలను వేద సంస్కృతాలు అభ్యసించిన బ్రాహ్మణులకివ్వాలని రానున్న శాసనసభ ఎన్నికలలో ప్రతి జిల్లానుండి కనీసం ఒక బ్రాహ్మణ అభ్యర్థికైనా పోటీ చేసే అవకాశం కల్పించాలని తీర్మా నించారు. ఎంసెట్‌లో ప్రథమ ర్యాంకు పొందిన బ్రాహ్మణ యువకుడు సత్యకుమార్‌ను ద్రోణంరాజు సత్యనారాయణ సన్మానించారు. ఆదివారం సాయంత్రం బాలాజీనగర్ బ్రాహ్మణ సేవా సంఘం భవనం నుండి వూరేగింపు బయలు దేరింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, జిల్లా ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. మధుసూదనశాస్త్రి, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు కె. బాలసుబ్రహ్మణ్యం, సినీ రచయిత వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్, కుర్తాళం పీఠాధిపతి శివ చిదానంద భారతీస్వామి పాల్గొన్నారు. అనంతరం టౌన్‌హాల్‌లో జరిగిన బహిరంగసభలో ఇఫ్కో ఛైర్మన్ పెళ్లకూరు రామచంద్రారెడ్డి బ్రాహ్మణులను ప్రశంసలతో ముంచెత్తారు. అప్పటి వరకు బ్రాహ్మణేతరుడు సభకు రావడమేమిటని మెటికలు విరుస్తుండిన వారు చప్పట్లు చరిచారు.



నేదురుమల్లి జనార్దన రెడ్డి ట్రస్ట్ తరఫున నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి స్వీకరిస్తున్న విద్యార్థి శ్రీనిధి; ఆనం సంజీవ రెడ్డి, విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ జి. ప్రభాకర్ రావు, ట్రస్టు నిర్వాహకుడు పి.వి. రమణారెడ్డి

స ణు గు డు

* పత్రికలు తగులబెడితే వాస్తవాలు దాగుతాయా?
* జెక రెడ్డికి నల్లజెండాల స్వాగతం

మాగుంట సుబ్బరామరెడ్డి గారికి ముందుగా థ్యాంక్స్ చెప్పడం నా ధర్మం. సాధారణంగా వార్తల పైన కసిరేగిన వారందరూ బంకులపై పడి పత్రికలు పెరుక్కొని అగ్గిపుల్లగీసి పడేస్తుంటారు. కానీ వారిది డబ్బును లెక్క చేయాల్సిన అగత్యం లేని సంపన్నులు కదా- అందువల్ల టౌన్‌లోని బంకుల్లో గతవారం జమీన్‌రైతు పత్రికలు టోకున కొని, వీధిలో తగలేసి వెళ్లారు వారి అనుచరులు. ఆత్మకూరు బస్టాండు, ఎసి బొమ్మ, చిన్నబజారు, ట్రంకురోడ్డులలోని బంకులలోని పత్రికలన్నీ వీరు తగలబెట్టేశారు. డబ్బిచ్చి కొన్నారు కాబట్టి ఎవరికీ నష్టం లేదు. అయితే ఒక్కటే అసంతృప్తి; వారికా ఉద్దేశ్యముందని ముందుగా ఒక్కమాట చెప్పి వుంటే, ఏ పాతిక వేలో యాభైవేలో కాపీలు అచ్చొత్తించి మేమే అందించి వుండేవారం కదా? ఈసారి అటువంటి ఆలోచనేదైనా వుంటే ముందే చెప్పండి సార్; మరిగిన్ని కాపీలు మీకందించి సహాయపడ్తాం! పోతూ పోతూ ఆ దహనవీరులు - ఇప్పుడు పత్రికలు మాత్రమే తగలబెడ్తున్నాం. ఇంకొక సారి ఇవి మళ్ళీ అమ్మకానికి పెట్టావంటే నీ బంకే తగల బెట్టేస్తాం అని హెచ్చరించి వెళ్లారట. అదెట్లా వుంటుందో చూద్దామని ఆ బంకు ఓనరు అప్పటి కప్పుడే పత్రికలు వ్రేలాడదీశాడు కాని, బంకు తగుల పెట్టడానికి ఎవరూ రాలేదు.

ఇంతకీ వీరిలో ఇంత కచ్చి కల్గించేంత విమర్శ ఏమున్నది గతవారం మా వార్త విశ్లేషణలో!

వ్రాసినదేమైనా అసత్యమా? అభూత కల్పనా? వారిలో అంతటి ఆవేశం ఎందుకు కలిగింది? ఎందుకంత ఆగ్రహం చెందారు? పత్రిక కాపీలు తగలబెట్టించుకోవడం జమీన్‌రైతుకు కొత్తేమీ కాదు. అరవైఐదేళ్ల సుదీర్ఘ

డోలేంద్ర

కొరవ 7 పేజీలో

బైపాస్ రోడ్డు పూర్తయిందట- మంత్రిగారు ప్రకటించేశారు!

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆలపాటి ధర్మారావు 17తేది జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ చోట్ల రోడ్ల నిర్మాణానికి విరివిగా నిధులు మంజూరైన విషయాన్ని వెల్లడించారాయన. టౌన్‌లో 10కోట్ల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు, ఉదయగిరి నుంచి దుర్గం వరకు తారురోడ్డుకు 2కోట్లు, వెంకటగిరి నుండి గూడూరు వరకున్న రోడ్డుకు మూడు కోట్లా 50లక్షలు మంజూరయ్యాయి. ఇవేగాక కనిగిరి నుండి బద్వేలుకు, కుర్రంపల్లి నుండి కృష్ణపట్నం, పెద్దపల్లి నుండి హిమ్మూరుకు, వింజమూరు నుండి బద్వేలు రోడ్లకు మరో రెండు కోట్లు మంజూరైనట్లు మంత్రి చెప్పారు.

34 కోట్లరూపాయలతో 16 కిలో మీటర్లు సాగే నెల్లూరు బైపాసరోడ్డు పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధంగా వున్నట్లు పచ్చి అబద్ధం [illegible] చెప్పారు మంత్రిగారు. బహుశా అధికారులు ఆయన చేతికిచ్చిన లెక్క వివరాలు అంత తప్పు దారి పట్టించేట్లు వున్నాయేమో! [illegible] 26లక్షలతో నిర్మించిన [illegible] రైల్వే బ్రిడ్జి పని పూర్తయ్యి [illegible]రంభానికి చేరువలో వున్నట్లు [illegible]

[illegible] కుడితిపాళెం, కప్పరాళ్ల తిప్ప గ్రామాలలోని పెద్యాల్ కులాలవారికి రొయ్యల చెరువుల నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మాతమ్మలు, స్కావెంజర్ల పునరావాసాలకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న శ్రద్ధ పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. హైస్కూళ్లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీకాలేజీల బిల్డింగ్ వ్యయంలో 25శాతం నిధులు ఇచ్చిన దాతలు పేర్లు విద్యా సంస్థలకు పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతించినట్లు చెప్పారు. జిల్లాలో మైనర్ డ్రెయిన్ అభివృద్ధికి మంజూరు చేసిన రెండున్నర కోట్ల రూపాయలతో పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ఎక్కువ రేట్లతో టెండర్లు వేసినందున పనులు సెప్టెంబర్‌లో మొదలు పెట్టడం లేదని తెలిపారు. సోమశిల [illegible] ప్రభుత్వం నుండి [illegible] 45కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. సాంబశివరావు కోరారు. సమావేశంలో ఒంగోలు ఎమ్పీ శ్రీ మాగుంట సు[illegible]రెడ్డి, శాసన సభ్యులు సివిశేషారెడ్డి, [illegible]రెడ్డి, డాక్టర్ సుందరరామిరెడ్డి, ఇతర [illegible] పాల్గొన్నారు.

నెల్లూరు సంగతులు

మెట్టా పదవీస్వీకారోత్సవం

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవిని హంగు, ఆర్భాటాల మధ్య మెట్టా చంద్రశేఖరరెడ్డి 17తేది స్వీకరించారు. ఇన్ ఛార్జి మంత్రి శ్రీ ఆలపాటి ధర్మారావు, ఇఫ్కో ఛైర్మన్ శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి, మాజీ స్పీకర్ ఆర్ఆర్, ఎమ్పీ సుబ్బరామరెడ్డి, ఎమ్మెల్యేలు జెకరెడ్డి, విష్ణువర్ధనరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ వేమారెడ్డి రామచంద్రారెడ్డి, మరుపూరు కోదండరామిరెడ్డి తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవకు గుర్తింపుగా గ్రంథాలయ ఛైర్మన్ పదవి మెట్టాకు లభించిందని ఎమ్పీ మాగుంట సుబ్బరామరెడ్డి అన్నారు. మెట్టా తన నిజాయితీని నిలబెట్టుకొని సంస్థకు మంచిపేరు తేవాలని కోరారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని యువకుడైన చంద్రశేఖరరెడ్డి వమ్ముచేయడన్న నమ్మకం [illegible]ందని మంత్రి ఆలపాటి ధర్మారా[illegible] చెప్పారు. మంత్రికి జరిగిన[illegible] సంబరంతో ప్రమాణ స్వీకారోత్సవం జరగడం మెట్టా మంచితనానికి నిదర్శనమని ఇఫ్కోఛైర్మన్ శ్రీ పెళ్లకూరు రామ చంద్రారెడ్డి అన్నారు. జెకరెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామరెడ్డి, మాదాసు గంగాధరం, విష్ణువర్ధనరెడ్డి,

కొరవ 8 పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

బైట్లర్ రాక వాయిదా

కేంద్ర ఉపరితల రవాణా మంత్రి శ్రీ జగదీశ్ టైట్లర్ నెల్లూరు కార్యక్రమం వాయిదా పడింది. ఆయన 28 తేది రావలసి వుండింది; ఇప్పుడు 1 తేది అంటున్నారు. ఇంకా ఖచ్చితంగా ఖరారైనట్లు లేదు.

టైట్లర్ పర్యటనను జిల్లాలో తమ బల ప్రదర్శనకు అవకాశంగా వారు కోవాలని జనార్దన రెడ్డి వ్యతిరేక కూటమి ప్రయత్నిస్తూంది. సర్వేపల్లి నియోజక వర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనాన్ని సమీకరించ దానికి సన్నాహాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే సి.వి. శేషారెడ్డికి వ్యతిరేకంగా ఒక కూటమి నేర్పర్చ డానికి ఇదే అదును అనుకున్నట్లుంది.

నాయకులు తమ వ్యక్తిగత ప్రతిష్ఠ, పట్టుదలల కోసం కాంగ్రెస్ పార్టీని తలా ఒక వైపుకు లాగి చివరకు కుక్క చింపిన విస్తరి చేసేట్లున్నారు.

టివిలో రంగనాథుడు

శ్రీ రంగనాథ స్వామి దేవాలయం పై హైదరాబాదు దూరదర్శన్ కేంద్రం ఇటీవల ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రసారం చేసింది. దేవాలయం చరిత్ర, పూజా విధానాలు, విశిష్టత, మహిమలు విపులీకరిస్తూ శ్రీ రాళ్లపల్లి రామసుబ్బారావు వ్రాసిన ఆరు గీతాలను, శ్రీమతి రాళ్లపల్లి సుబ్బలక్ష్మి, కుమారి గాయత్రి శ్రావ్యంగా గానం చేయడమే ఈ కార్యక్రమం. శ్రోతలను విశేషంగా ఆకట్టు కున్నదీ కార్యక్రమం. దూరదర్శన్ నిర్మాత శ్రీమతి యమునా సంజీవ్, కెమెరామెన్ శ్రీ విజయ కుమార్ చాలా శ్రద్ధ తీసుకొని, ఈ విశిష్ట కార్యక్రమం రూపొందించారు. రంగనాథుడ్ని నయనానంద కరంగా అంధ్రుల కందరికి చూపించారు.

ఎఐసిసి పరిశీలకుడు

నెల్లూరు జిల్లాకు ప్రత్యేకంగా నియమితులైన ఎఐసిసి పరిశీలకుడు శ్రీ రాంప్యారిఫనిర్క్ 21 తేది నెల్లూరు వచ్చారు. కార్యక్రమం ప్రకారం ఆయనిక్కడ చాలా కాలం వుండ వలసి వుంది. కాని, మజ్జి తులసీ దాస్ అకాల మరణంతో తన కార్యక్రమం రద్దు చేసుకుని వెళ్లిపోయారు.

జిల్లాలో వివిధ గ్రూపుల మధ్య సమన్వయం కుదిర్చి, ఎన్నికలలో, అందరినీ ఒక త్రాటి మీద నడిపించడమే తన పర్యటనో ద్దేశ్యమని; టిక్కెట్లకు అభ్యర్థుల ఎంపిక వగైరా తతంగాలతో తనకు నిమిత్తం లేదని స్పష్టంగా చెప్పేశాడా పరిశీలకుడు. ఇప్పటి వరకు జిల్లాలో 50 వేల మంది కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారని, పార్టీ ఎంత పటిష్ఠంగా వుందో తెలుసు కోవడానికి ఇదే నిదర్శనమని అన్నారాయన.

నక్సలైట్లను రిమాండ్‌కు పంపారు

నెల్లూరు నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర 10 తేది రాత్రి కె. సుబ్రహ్మణ్యం నాయుడు అనే కాంట్రాక్టరును పాశవికంగా చంపిన నక్సలైట్లలో ఇద్దరిని 21 తేది జిల్లా కోర్టులో హాజరు పెట్టారు. న్యాయమూర్తి కె. ఇస్మాయిల్ వారిని అక్టోబరు 24 తేది వరకు జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపుతూ ఉత్తర్వు చేశారు. జిల్లా జైలులో నక్సలైట్లను వుంచేందుకు సరైన బందో బస్తు ఏర్పాట్లు లేవని జైలు అధికారులు తట పటాయించినా, న్యాయమూర్తి గట్టిగా మందలించడంతో వారిని తీసుక వెళ్లారు. ఈ కేసులో తక్కిన ముద్దాయిలు ఇంకా దొరక లేదు.

కోళ్ల జబ్బు మనుషులకు రాదు

జిల్లాలో విస్తృతంగా వ్యాపించి, కోళ్ల పరిశ్రమను తీన్రారు చేస్తున్న గంభోరా వ్యాధి మనుషులకు వ్యాపించే ప్రమాదం వుందని ఒక దిన పత్రిక వ్రాసిన వార్త పెద్ద సంచలనం సృష్టించింది. శాస్త్రవేత్త లందరూ దీనిని ఖండిస్తున్నారు. గంభోరా అనేది ఒక రకమైన వైరస్. కోళ్లు చిన్న వయస్సులో వున్నప్పుడు అది సంక్రమిస్తుంది. ఆ వయస్సులో కోళ్లు తినడానికె పనికిరావు. అందువల్ల వాటిని హోటళ్లలో వండి, వడ్డిస్తున్నారన్న నింద నిరాధారం. పై పెచ్చు ఈ వైరస్ కోళ్ల వరకె పరిమితం. మనుషులకు సోకదు.

ఈ వార్త వచ్చిన తర్వాత జిల్లాలో కోడి మాంసం వాడకం 30 శాతం మేర పడి పోయిందట. శాస్త్ర, సాంకేతిక ప్రాతిపదిక లేకుండా, కేవలం వూహలతో వార్తలల్లితే దాని దుష్ప్రభావం ఎంత తీవ్రంగా వుంటుందో విలేఖరులు గుర్తించాలి.

ఆర్టీసి నియామకం ఇంకా అనిర్ణయం

నెల్లూరు ఆర్‌టిసి రీజినల్ బోర్డు ఛైర్మన్‌గా శ్రీ పత్తి రవీంద్ర బాబు నియామకం ఇంకా ఊగిస లాటలోనే వుంది. మాగుంట సుబ్బరామ రెడ్డి గారి ప్రోద్బలంతో ముఖ్య మంత్రి మొదట హామీ ఇచ్చారు. కాని, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి అందుకు అభ్యంతరం తెల్పారు. ఎన్నికల సమయంలో పార్టీకి ఏదో ఒక రూపంగా ఉపకరించే నాయకులకు పదవు లివ్వడం సముచితమని, ఆయన వాదించారట. ఫైలు పెండింగ్‌లో పడి పోయింది. ఉభయ పక్షాలూ

కొరవ 7 పేజీలో

సణుగుడు

(నాల్గవ పేజీ కొరవ)

ప్రయోగాలలో అటువంటి కోపతాపాల్ని ఎంటినో అనుభవించింది; భరించింది. ఫ్యూడల్ శక్తులతో ఎప్పుడు విభేదించినా అటువంటి ప్రతీకారాలు తప్పవు. బలప్రయోగంతో, ఒత్తిళ్లతో పత్రికా స్వేచ్ఛను హరించడానికి, తమకనుకూలంగా లొంగదీసుకోవడానికి ప్రయత్నించడం పెద్దవారి కలవాటే. కాని ఆ పప్పు లెప్పుడూ ఈ ప్రాంగణంలో ఉడకలేదు. బ్రిటీషు పాలకుల నిర్బంధాలు, నిషేధాలు అనుభవించిన వెంకటగిరి జమీందార్ల దౌర్జన్యాలు, ప్రలోభాలు; చవిచూసిన శ్రీ ఆంధ్ర ఉద్యమ ప్రజా ఉప్పెనకు ఎదురీది నిల్చిన సాహసోపేత చరిత్ర కల్గిన పత్రిక ఇది. తాటాకు చప్పుళ్లకు బెదిరిపోతుందా?

అయితే ఈ దహన కాండ సుబ్బరామరెడ్డి గారికి తెలిసి జరిగిన విషయమని మేమనుకోవడంలేదు. చుట్టూ చేరిన ఉపగ్రహాలివే మెహర్బానీకోసం వీరావేశం ప్రదర్శించి వుండాలి. సంపన్నుల రాజకీయాల శైలిలో ఇది సర్వసాధారణం. వారికి ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధం వుండదు. మధ్యలో ఎవరో ఒకరు లింకు కల్పాలి. బెల్లం చుట్టూ ఈగలు తప్ప సీతాకోక చిలుకలు మూగవు కదా? ఈగలు, దోమలకు మంచి ఆలోచనలెట్లా వస్తాయి?

అయితే వీరొక విషయం మర్చిపోతున్నారు. పత్రికలు తగులబెట్టినంత మాత్రాన, వాస్తవాలు కనుమరుగు కావు. వాటినెవరూ దాచిపెట్టలేరు. కేవలం ధనం అర్హతగా పదవులు పంచి పెట్టబడడం, అధికారులను లొంగదీసుకొని వ్యతిరేకులను హింసించజూడడం ఎక్కువ కాలం రాజకీయాలు చేయాలనుకునే వారికి తగని పనులు. అందర్నీ డబ్బుతో కొనలేరు; పోలీసు లాఠీలకో, సేల్స్‌ట్యాక్స్ రెయిడ్స్‌కో భయపడి అందరూ పాదాక్రాంతం కారు. ఈ నిజం ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది.

* * *

నెల్లూరు శాసనసభ సభ్యుడు శ్రీ జకెరెడ్డికి స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలో ఈ మధ్య కొందరు స్థానికులు నల్లజెండాలతో స్వాగతం చెప్పారు. రాజకీయవాదులు నల్లజెండాలను ఎదుర్కొనడం పెద్ద విశేషమేమీకాదు. ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులకు కూడా అప్పుడప్పుడు ఇటువంటివి తప్పవు. అటువంటి సంఘటనలన్నీ గిట్టని మరొక రాజకీయవాది లేదా పార్టీ సృష్టించినవే అయివుంటాయి. ప్రధాని సమక్షంలో ముఖ్యమంత్రి మీద చెప్పులు విసిరే దుర్ఘటనలూ చాలా మామూలుగా జరిగిపోతున్నప్పుడు, ఒక ఎమ్మెల్యేకి నల్లజెండాలు ఎదురుకావడం పెద్దగా పట్టించుకోవలసిన సంగతికాదు.

కాని, ప్రజలు తమకు ప్రతినిధులుగా వుండేవారి పట్ల ఎంత త్వరగా అభిప్రాయాలు మార్చుకొంటారో చూసినప్పుడు ఆశ్చర్యం కల్గుతుంది. ఐదేళ్లక్రితం ఇదే జకెరెడ్డికి ఇదే నెల్లూరు టౌన్ బ్రహ్మరథం పట్టింది. పూలపై నడిపించింది. జనం జేజేలు పల్కారు. జైజై నినాదాలతో హోరెత్తించారు. అదే టౌన్‌లో, అదే జనం ఐదేళ్లలో అదే జకెరెడ్డికి నల్లజెండాలతో నిరసన తెల్పుతున్నారు; విమర్శలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు; నడివీధిలో నిలేస్తున్నారు.

ఎందుకింత మార్పు? ఎవరిది తప్పు? ప్రజలాదా- ఎమ్మెల్యేలదా? లోపం ఎక్కడుంది? ఎవరిలో వుంది? ఒక ఎమ్మెల్యేగా నిర్వర్తించవలసిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చక పోవడమే దీనికి కారణమా? లేక ఎంత చేసినా జనాన్ని తృప్తి పర్చడం అసాధ్యమౌతున్నదా? రాజకీయవాదులు ఇంత త్వరగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడంలో ప్రజల తప్పు కంటే, నాయకుల ప్రవర్తనలోని లోపమే ఎక్కువగా వుండాలి. ఆత్మపరిశీలనతో తమలోని తప్పులను తాము తెలుసుకొగల్గే స్థితికి రాజకీయ వాదులు ఎదగడం అవసరం. లేకుంటే ప్రతి ఐదేళ్లకొకసారి ఒక కొత్త నాయకుణ్ని ఎన్నుకోవలసిన, ఎంచుకోవలసిన అవస్థ ప్రజలకు తప్పదు.

స్మృత్యంజలి

మా అబ్బాయి

గోసు వెంకట సుబ్బారెడ్డి

ఇరవైయవ వర్థంతి: **25.9.94**



నీ జ్ఞాపకాలను తలచుకొని నీవు లేని ఈ లోకాన్నుండి నీ ఆత్మశాంతికై చిరకాల జన్మరాహిత్యముగా నీవు దైవ సన్నిధిన చిరశాంతితో వుండవలెనని అనుక్షణము ప్రార్థిస్తూ

జి. రఘునారెడ్డి, సుమిత్రమ్మ - తల్లిదండ్రులు
రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దారు
మరియు కుటుంబ సభ్యులు,
ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు.

వేమారెడ్డి

(రెండవ పేజీ కొరవ)

ఘనతని రెబాల దశరథ రామిరెడ్డి చెప్పారు. సహకార బ్యాంకు అంటే స్వాహా బ్యాంకు అని వుండే భావాన్ని వేమారెడ్డి పోగొట్టినట్లు ,ఇళ్లమంత్రి పెంచలయ్య ప్రశంసించారు. అధమ స్థితిలో వున్న బ్యాంకును ఉన్నత స్థితికి తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే జె.కె.రెడ్డి కొనియాడారు. బాగా వున్న సంస్థలను నిర్వహించడం గొప్ప విషయం కాదని, చిన్నాభిన్నమైన సంస్థను ప్రక్షాళనచేసి రైతులకు, బలహీన వర్గాలకు సేవలందించడం అభినందనీయమని గూడూరు ఎమ్మెల్యే పత్రా ప్రకాశరావు అన్నారు. రాష్ట్ర సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులు పూసల రంగయ్య, మాజీ జి.ప్ర.ఛైర్మన్ మే.గ.రే. అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్థన రెడ్డి తదితరులు ప్రసంగించారు.

నెల్లూరు ముచ్చట్లు

(ఆరవ పేజీ కొరవ)

ముఖ్యమంత్రి తమకు న్యాయం చేస్తారనే ధీమాతో వున్నారు. ఏమౌతుందో చూద్దాం!

టీచర్ల ఇంటర్వ్యూలు

సెకండరీ గ్రేడ్ టీచర్ల ఉద్యోగాలకు చాలా పకడ్బందీగా ఇంటర్వ్యూలు జరుగు తున్నాయి. జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర అభ్యర్థులను ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నారు. నిక్కచ్చిగా, నిర్మొగమాటంగా, నిజాయితీగా ఇంటర్వ్యూలు జరిపిస్తున్నారు. అక్షరాస్యత సర్టిఫికెట్ల పై జాయింట్ కలెక్టర్ తరచు ఆగ్రహోదగ్రులౌతున్నట్లుంది. ఈ కోపంతో ఆయన నిజమైన సర్టిఫికెట్ వున్న వారిని, నకిలీలను కూడా ఒకే గాట కట్టేసి కొట్టేస్తున్నారట. అభ్యర్థులలో అలజడిగా వుంది.

ఎన్నికల సమయం; అధికారులు ఎంత నిజాయితీగా వ్యవహరించినా సిఫార్సు చీటీలకు విలువివ్వ కుండడం సాధ్యమౌతుందా?

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్థసంవత్సర చందా రూ. 50/-
విడి ప్రతి రూ. 2-00 లు

అమెరికా

(రెండవ పేజీ కొరవ)

ఉదయభాస్కర్ అనే ఇంజనీరు ఇంట్లో ఒకరోస్పురవారంపైగా గడిపాము నేను. ఆయన, ఆయనభార్య శ్రీమతి కుసుమ నన్ను ఎంత ఆదరంగా చూశారో చెప్పలేము. చికాగోలో, న్యూజెర్సీలో కూడా మనవారి ఇళ్లలోనే వున్నాము నేను. వారి కుటుంబ సభ్యులందరూ అరమరికలు లేకుండా అతిథి మర్యాదలు చేస్తుంటే చాలా ఇబ్బందిగా కన్పించింది. వారందరికీ వ్యక్తిగతంగా కృతజ్ఞతలు చెప్పుకోవలసి వుంది. చాలా స్వచ్ఛమైన, నిజాయితీతో కూడిన ఆతిథ్యం వారిది. తెలుగువారు ఎక్కువగా ఒకరినొకరు కలిసేది దేవాలయాలలోనే. ప్రతి నగరంలో వెంకటేశ్వరస్వామి దేవాలయ లున్నాయి. రాజరాజేశ్వరి, విఘ్నేశ్వరులతో పాటు శివాలయాలూ వున్నాయి. ఆంధ్రనుంచి ప్రతి దేవాలయానికీ పూజారులను తెప్పించి, నియమించుకున్నారు. దేవాలయాలు సాధారణంగా ఎయిర్ కండిషన్డ్ చేసి వుంటాయి. గర్భగుడి మినహా తక్కిన భాగమంతా కార్పెట్లు పరచి వుంటారు. పరిశుభ్రతకు మారుపేరుగా వుంటుంది ఆవరణమంతా. పులిహోర, దద్ధోజనం వంటి ప్రసాదాలు పూర్తిగా ఉచితం; కానీ, ప్రసాదాలు తీసుకున్నవారంతా ఎంతో కొంత హుండీలో వేసి వెళ్తుంటారు. యాపిల్ జ్యూసులు, ఆరెంజి జ్యూసులతో కూడా అభిషేకాలు జరుగుతుంటాయి. ఆంధ్రనుంచి పలురకాల ఆభరణాలు తెప్పించి దేముళ్లను అలంకరిస్తుంటారు. ఒక్క మేళం మాత్రమే కొరత; టేప్ రికార్డర్ ఆన్‌చేసి ఆ లోపం తీర్చేస్తున్నారు పూజారులు. వారికి విపరీతమైన ఆదాయం ఉంది. ఖరీదైన కార్లు, ఇళ్లు సమకూర్చుకోగల్గుతున్నారు. అక్కడి మన వారిలో భక్తి ఎక్కువ. చాలా ఇళ్లలో పొద్దున్నే వెంకటేశ్వర సుప్రభాతం విన్పిస్తూంటుంది. సత్యనారాయణ వ్రతం, వరలక్ష్మి వ్రతం వంటివి తమ తమ ఇళ్లలో [illegible] చేస్తూంటారు. పిల్లలకూ [illegible] నేర్పించడం చూస్తాం. ఆయితే పది, పదిహేను శాతం మంది తెలుగు వాళ్లు మాత్రం పూర్తిగా అమెరికన్ జీవనశైలికి అలవాటు పడిపోయారు. అటువంటి కుటుంబాలలోని యువతరంలో ఈ మార్పు మరీ కొట్టొచ్చినట్లు కన్పిస్తుంటుంది. ఇటీవల కాలంలో కొత్తగా వెళ్లిన యువ దంపతులు కొందరు ఆ విచ్చలవిడికి బానిసలు కావడం కన్పించింది.

అమెరికాలోని ఆంధ్రులందరూ సిరి సంపదలతో తులతూగుతున్నారని, అమెరికాకు వెళ్ళినవారందరూ అదృష్టవంతులని అనుకోవడం పొరపాటు. పదిహేను, ఇరవయ్యేళ్ళ క్రితం అమెరికాకు వెళ్ళిన కుటుంబాలు కుదురుకున్నంత భద్రంగా, ఇటీవలే అక్కడికి వెళ్లినవారు జీవితాలలో స్థిరపడలేక పోతున్నారు. పలు రకాల సమస్యలతో సతమతమౌతున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం చాలా మందిని ఇబ్బంది పెడుతున్నది. రూపాయలలో లెక్కవేస్తే లక్షలలో జీతాలున్నా, ఇల్లు గడవడానికి బొటాబొటిగా సరిపడే పరిస్థితి. అందువల్లే భార్య, భర్త ఇద్దరూ ఉద్యోగం చేయక తప్పడంలేదు. ఈ ప్రభావం పసి పిల్లల పైన పడుతున్నది. ఇంటిపని, ఉద్యోగం, పిల్లల ఆలనా పాలనా, ఇతర వ్యాపకాలతో క్షణం తీరిక లేకుండా బ్రతక వలసి వస్తున్నది.

ఈ జీవన యాంత్రికత పట్ల విసుగు, విరక్తి కల్గుతున్నా తిరిగి భారతదేశానికి రావడానికి అందరూ సుముఖంగా లేరు. తమ విద్యార్హతకు తగిన వృత్తులు, ఉద్యోగాలు, అవకాశాలు ఇక్కడ లేక కొందరు; అక్కడి వలె ఇక్కడ భౌతిక సుఖాలు లభించవనే భావంతో కొందరు అసంతృప్తితోనైనా అమెరికాలోనే స్థిరపడిపోతుంటే - అధిక భాగం తెలుగువారు తమ పిల్లలు తమతో కలసి రారనే భయంతో, వారిని వదలి పెట్టి వుండలేక తాము పుట్టిన వూరికి తిరిగి వెళ్లాలనే కోరికను బలవంతంగా అణచుకొంటున్నారు. తమ బంధువులు, స్నేహితులు అప్తులు అందర్నీ వదలి దూరంగా వుండవలసి వస్తున్నదనే కొరత అందరిలోనూ వుంది.

అమెరికాయాత్ర గురించి ఇప్పటికి చాలా సుదీర్ఘంగా వివరించాము. ఇంతటితో సెలవు!

-దేవేంద్ర

నెల్లూరు సంగతులు

(నాల్గవ పేజీ కొరవ)

పెళ్లకూరు రామచంద్రారెడ్డి 'మెట్ట'కు పదవి వచ్చేందుకు కారకులని జనానికి గుర్తు చేశారు. చివరన మెట్ట చంద్రశేఖర రెడ్డి కృతజ్ఞతలు చెబుతూ ముఖ్యమంత్రి, జిల్లా నాయకులు గౌరవించ తగ్గ పేరు తెచ్చుకుంటానన్నారు. మాగుంట సుబ్బరామరెడ్డి, వేమారెడ్డిని మెట్టచంద్రశేఖరరెడ్డిని ఈ సందర్భంగా సన్మానించారు.

అక్టోబర్ 2 న గద్దర్ రాక

సంపూర్ణ మద్యపాన నిషేధ ప్రచారం కోసం అక్టోబర్ 2తేది వి.ఆర్ కళాశాల గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు వావిలాల గోపాలకృష్ణయ్య, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కళ్యాణరావు, నిషేధ ప్రచార కమిటీ సభ్యులు వి.అనంతరామయ్య, పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, మహిళా వేదిక కన్వీనర్ శ్రీమతి సుహాసిని ప్రధాన వక్తలు. ఎబియం స్కూల్ నుండి ప్రదర్శన బయలుదేరుతుంది; జన నాట్యమండలి కళాకారుడు [illegible] విప్లవ గీతాలాపనలు కూడా వుంటాయంటున్నారు కన్వీనర్ ఎన్. పురంధర్.

జనార్ధనరెడ్డి ట్రస్ట్ పోటీల్లో విజేతలు

విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందింప జేసేందుకు మాజీ ముఖ్య మంత్రి శ్రీ నేదురు మల్లి జనార్ధనరెడ్డి పేరిట ఏర్పాటైన ట్రస్ట్ రాష్ట్ర స్థాయిలో గత సంవత్సరం నుండి వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహిస్తున్నది. ఈసారి 17,18 తేదుల్లో ఇందిరాభవన్‌లో జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా పలు కళాశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలు ఇంగ్లీషు, తెలుగు భాషలలో నిర్వహించారు. ఇంగ్లీషు వక్తృత్వ విభాగంలో చిత్తూరుకు చెందిన ఎం.రాజేశ్వరి, విజయవాడకు చెందిన ఎ. ఎవిస్ కుమార్, నెల్లూరుకు చెందిన బి. చందన, హైదరాబాద్‌కు చెందిన మీనన్ విజేతలుగా నిలిచారు. తెలుగు విభాగంలో నెల్లూరుకు చెందిన విద్యార్థి బి. మోహన్, గూడూరు విద్యార్థిని మెహనాజ్ బేగం, షేక్ రఫీ, వరంగల్‌కు చెందిన సయ్యద్ ఖాదర్ బహుమతులు గెల్చుకున్నారు. ఇంగ్లీషులో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన డి. శ్రీనిధి, మీనన్, విద్యానగర్‌కు చెందిన సురేష్ కుమార్, నెల్లూరుకు చెందిన డి. చందన వరుస స్థానాలు పొందారు. తెలుగులో జరిగిన పోటీల్లో గూడూరుకు చెందిన షేక్ రఫీ, విద్యానగర్‌కు చెందిన సి. మధుసూధనరెడ్డి, హనుమకొండ విద్యార్థి ఎన్.డి. ఖాదర్ అలీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెల్చుకొన్నారు. విద్యానగర్ ఎన్‌టిఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ప్రభాకరరెడ్డి అధ్యక్షతన జరిగే బహుమతి ప్రదానోత్సవసభలో డిసిసి అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి 1000, 600, 400 రూపాయల విలువ చేసే బహుమతులను విజేతలకు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.బి. సుబ్రహ్మణ్యం, ట్రస్ట్‌సభ్యులు న్యాయవాది శ్రీ పి.వి. రమణారెడ్డి కూడా పాల్గొన్నారు.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

అప్పటికి ఆమె జలుకుడేలేదు. ఆ దిబ్బమీద గూడా అప్పటికి లోతుగా నీళ్లు వచ్చేసినవి సాయంత్రం 7 1/2 గంటల నుండి రాత్రి 10 1/2 గంటల దాకా ఆ ప్రాణి ఆ దీవి గడ్డమీద, అల్లాడి అల్లాడి నీళ్లు హెచ్చినంతట కొట్టుకొనిపోయి వుంటుంది. అంతా చీకటి కోణం. ఏమీ కనిపించలేదు. పాపం. దొరస్వామి అయ్యంగార్ గూడా సాహసంతో నీళ్లల్లోదూకి యీదినాడు. వారికాలుగూడ రాతికి తగిలి గాయమైందేగాని ఏమీ ఉపకరించలేదు. ఈ ఆపద సమయంలో ఏ.సి. సుబ్బారెడ్డి. నెల్లూరు కరణం పెగ్రాజా వెంకట్రామణయ్య గారలు చేసిన కృషి ఎంతో శ్లాఘ్యాపాత్రమైనది. దొరస్వామి గారి సాహసకార్యంగూడా మెచ్చుకోతగింది. వీరి కృషికి తగ్గట్టు భగవంతుడు చేయూత నివ్వలేదు.

-మా ప్రత్యేక విలేఖరి.

నెల్లూరు ముచ్చట్లు
ఏటికి నీళ్లు

19 తేది సాయంత్రం 7 గంటల ప్రాంతంలో కొత్తగా నీళ్ళువచ్చినవి. 20తేది ఆనకట్ట మీద 3 1/2 అడుగు నీళ్లున్నవి. 21తేది 2 1/2 అడుగు నీళ్లు వున్నవి. రేపటి, యెల్లు పూర్తిగా తగ్గిపోవచ్చు.

ఏటికి నీళ్లు వచ్చినప్పుడంతా కొంతమంది మనుష్యులు ప్రమాదవశాత్తు చని పోవడం చూస్తున్నాము. అధికార్లు జాగ్రత్త వహిస్తే ప్రమాదం జరగదు. మొన్నటి ప్రమాదం చూడండి. నీళ్ళు ముందుగా వస్తవని [illegible] అలాంటప్పుడు ముందుగానే, ఏటితలుపులు [illegible] పోలీసు బందోబస్తు వుంటే ఈ ప్రమాదం జరిగే వుండదు. సాయంత్రం 7 గంటలకు గూడా తలుపులు దిగించకుండా వుండడం, 19తేది సాయంత్రం 7 గంటలకు ఆనకట్ట ఉద్యోగులు పోలీసుకు రిపోర్టు చేసినా 20తేది సాయంత్రం వరకు పోలీసు శ్రద్ధ పుచ్చుకోకుండడం విచారకరం. అయితే 20 తేది సాయంత్రం డిప్టికలెక్టరు నోటీసుకురావడం, వారు అప్పుడే డి.వై.యస్.పి.కి కబురు చేయడం, మరుకైన విగ్రహం డి.వై.ఎస్.పి వెంటనే తగు ఏర్పాటు చేయడం సంతోషించతగిన విషయమే.

ఇక మీదటైనా సంగంవద్దనుండి టెలిఫోన్ రాగానే అధికార్లు శ్రద్ధవహించి బాటసారుల ప్రాణాలు కాపాడుదురని ప్రార్థన.

శివారెడ్డి పద్యాలు

డాక్ట్కరు శివప్రసాదరెడ్డి

పుట్టినోరుతిరిగిపొయ్యేదిఖాయమ్ము
పొయ్యినోడుతిరిగిపుట్టబోడు
కలసిపోయెతండ్రికాలప్రవాహంలో!
శివప్రతాపరెడ్డి! చింతపడకు.

తుంగాసుబ్బారెడ్డి విరాళం

వేనవేలుఖర్చువిఘ్నేశ్వరునిపేర,
పూల్లమొన్నగొప్పవుత్సవమ్ము
కూచిపూడివారికొంగ్రొత్తనృత్యమ్ము
దాన్సుయిదొకగొప్పదాన్సుకవిక!

పంచాంగం

సెప్టెంబరు తిథులు

భాద్రపద బహుళ

తే 24 శని	చతుర్థి	ఉ.గ. 6.46 వ
తే 25 ఆది	పంచమి	ఉ.గ. 8.46 వ
తే 26 సోమ	షష్ఠి	ఉ.గ. 10.47 వ
తే 27 మంగళ	సప్తమి	ప.గ. 12.31 వ
తే 28 బుధ	అష్టమి	ప.గ. 1.52 వ
తే 29 గురు	నవమి	ప.గ. 3.00 వ
తే 30 శుక్ర	దశమి	ప.గ. 3.12 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

గూడూరు డి.ము. కోర్టులో

O.S. No. 175/92

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
పొదలకూరు -వాది

Vs

D1 పెళ్ళూరు సుబ్బమ్మ
W/o. రంగయ్య
చిట్టేపల్లి (గ్రామం)
పొదలకూరు (మండలం)
నెల్లూరు జిల్లా.

నోటీసు

రాబట్టు నిమిత్తం వాది మీ[illegible] పై నంబరు దావా దాఖలు చేసియున్నందున మీరు 7.10.94 తేదిన పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకొని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

వాయిదా 7.10.94 సి. పరాంకుశరావు వాది యొక్క న్యాయవాది

ఫిల్మ్ సిటీలో తొలి చిత్రం తెలుగుదే!

సర్వ సదుపాయాలతో యావద్భారత దేశం గర్వించే రీతిలో మద్రాసులో నెలకొల్ప బడిన 'జయలలిత ఫిలిమ్ సిటీ'లో తొలిసారిగా చి[illegible]ంప బడిన ఘనత "ఆవేశం" చిత్రానికి దక్కుతుంది. రాజశేఖర్, నగ్మా జంట పై చిత్రీకరింప బడిన పాట ఇలా వుంది.

హీరో: "పొద్దున్న ఒక సారి.
సాయంత్రం ఒకసారి
ఫరవాలేదన్నారు పెద్దవాళ్లు
హీరోయిన్: సావిట్లో ఒకసారి
సందిట్లో ఒకసారి
చలి కావాలన్నారు
చిన్నవాళ్లు"

సెన్సార్ వారు ఈ పాటను ఏ విధంగా అర్థం చేసుకుంటారో మరి! కోడి రామకృష్ణ దర్శకత్వం వహించే ఈ చిత్రం సెప్టెంబర్ 30న విడుదల కావచ్చని నిర్మాత ఎన్. రామలింగేశ్వర రావు చెప్పారు.

హడావుడిగా శంకుస్థాపన

కొందరు భారీ చిత్రాల నిర్మాతలు హైదరాబాద్‌కు గుడ్ బై చెప్పి, మద్రాసుకు తరలి వెళ్లడంతో ఎంతో కాలంగా వాయిదా పడుతూ వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ సినీ వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ లిమిటెడ్ కార్మికుల గృహ సముదాయ ప్రతిపాదనకు మోక్షం లభించింది. రంగారెడ్డి జిల్లా జాగార్ గ్రామంలో కేటాయించబడ్డ 67 ఎకరాల స్థలంలో ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి హుటాహుటిగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో ప్రసంగించిన హీరో కృష్ణ "ఎన్నికలు వస్తున్నాయి గనుక ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలి" అని విజ్ఞప్తి చేశారు! అదీ విషయం!



చిలకపచ్చకాపురం చిత్రంలో మీనా

హైదరాబాద్‌కు పెద్ద నమస్కారం!

మన చలన చిత్రాభివృద్ధి సంస్థ (ఎఫ్.డి.సి) ఎవరి ప్రయోజనార్థం తరచు కొన్ని నిర్ణయాలు తీసుకుంటుందో దాన్ని పుట్టించిన వాడికి తెలియడం లేదు. గతంలో 25 శాతం షూటింగ్‌లను రాష్ట్రేతరంగా జరుపుకోవచ్చనే స్వేచ్ఛను నిర్మాతల కిచ్చి గత నెల 26న ఏర్పాటైన సమావేశంలో ఆ స్వేచ్ఛను తిరిగి లాగేసుకున్నారు. అత్యవసర పరిస్థితులలో పాటలను మాత్రమే రాష్ట్రేతరంగా చిత్రించుకోవచ్చని నిర్ణయించడంలో అంతర్యం ఏమిటి? చిత్ర పరిశ్రమకు వాడాల్సిన స్థలాన్ని వైశ్యా బ్యాంకుకు అద్దెకిచ్చే అధికారం; సినీ పరిశ్రమ ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఎఫ్.డి.సి. ఛైర్మన్‌కు ఉన్నప్పుడు - సినిమా క్వాలిటీ కోసం 25 శాతం షూటింగ్‌ను ఎక్కడైనా తీసుకునే స్వేచ్ఛ నిర్మాతకు ఎందు కుండకూడదు? సినిమా అభివృద్ధి కోసమనో, మౌలిక సదుపాయాల కోసమనో కొందరు ఎఫ్.డి.సి. బోర్డు సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి కడుతున్నారా? దీని మీద వెంటనే ఒక కమీషన్ వేయాలి. ఈ బోర్డు ఏర్పాటు చేయబడింది సినిమా అభివృద్ధికా?

దేవీవరప్రసాద్ విసుగు, విరక్తి!

వినాశనానికా? ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసే హక్కు ఎవరికుంది? కేంద్రంలోని పివి నరసింహా రావు ప్రభుత్వం అన్ని రంగాలలో సరళీకృత విధానాలు ప్రవేశ పెట్టి, మంచి పేరు తెచ్చు కుంటుంటే, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఈ బోర్డు సభ్యులు అనాలోచిత తొందర పాటు చర్యలతో

కొరవ 11 పేజీలో

రాజకీయ రొచ్చులో కాలు పెట్టను!

రాజకీయ రంగం ఇది వరకటిలా లేదు. అనారోగ్య కరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ధనం, పదవి, కీర్తి ఏదో ఒక దాని కోసం రాజకీయవేత్తలవుతున్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఎవరికీ లేదు.

భగవంతుని దయవల్ల నాకు డబ్బుకు లోటు లేదు. మన దేశమంతటా నా పేరు దాదాపు అందరికీ తెలుసను కుంటాను. నా వెనుక వున్న లక్షలాది మంది అభిమానులు సరేసరి. సినిమా రంగంలో నేను మకుటం లేని మహరాజులా ఉన్నాను. రాజకీయ రంగంలో ప్రవేశించ వలసిన అవసరం ఏముంది? మన ప్రధాని పి.వి. నరసింహా రావు గారికి నేనంటే ఎంతో వాత్సల్యం. ఆయనంటే నాకు చాలా గౌరవం. నేను అడపా దడపా ఆయన్ని సందర్శిస్తూంటాను. అది కారణంగా నేను కాంగ్రెస్ ఐ తరపున ప్రచారం

చిరంజీవి తేల్చి చెప్పేశాడు!

చేయబోతున్నానని ఒక హైదరాబాద్ పత్రిక ప్రచురించింది. మన ముఖ్యమంత్రి విజయ భాస్కర రెడ్డి గారికి కూడా నేనంటే ఆపేక్ష. హైదరాబాద్‌లో ఉండే మన ప్రధాని మనుమలు నాకు గాఢ మిత్రులు. అంత మాత్రం చేత నేను కాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రచారం చేస్తానని ఊహాగానం చేస్తే ఎలా? ఎన్టీ రామారావు గారు కూడా నా శ్రేయోభిలాషి. ఆయనంటే నాకెంతో అభిమానం. అసలు నన్ను కొత్తగా ఒక పార్టీ స్థాపించమని కొందరు బలవంత పెట్టారు. నన్ను ముందుంచుకొని, వెనుక వాళ్లు కావలసినది సాధించుకోవడాని కనుకుంటాను. కాని, నేను బుట్టలో పడతానా? ఒక పెద్ద మనిషికి నేను చేతులెత్తి దండం పెట్టి, నన్ను రాజకీయాల రొచ్చులోకి దింపకండి. కావలిస్తే మీరు సినిమా తీయండి. నేను నటిస్తాను అన్నాను. ఆయన వారం తిరక్కుండానే నోట్ల సూట్‌కేస్‌తో వచ్చి, నన్ను కాల్ షీట్ అడిగారు. వాలో నేను నవ్వుకున్నాను. నేను దిన పత్రికల ద్వారా లోక పరిస్థితులు తెలుసు కుంటుంటాను. నా ఓటు హక్కును వినియోగించు కుంటాను. రాజకీయాలతో నా సంబంధం అంత వరకే" అన్నారు చిరంజీవి.

మోహన్ బాబు కూడా ఇదే పాట. ఆయన తెలుగు దేశం వీరాభిమాని అని అందరికీ తెలుసు. ఈ మధ్య తన చిత్రాల కలెక్షన్లు తగ్గినప్పట్నుంచి ఇతర పార్టీల వారు తన చిత్రాలను చూడరం లేదేమోనని ఆయనకు భయం పట్టుకున్నదట.

"అక్షయపాత్ర"

నెల్లూరీయుడు సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో విజయ శాంతి నటించే చిత్రం "అక్షయపాత్ర". రచన: పరచూరి సోదరులు.

నవ్వులజల్లులే కాదు, నరాలు జివ్వు మన్పించే వయ్యారాలు కూడా!

పేకాట పాపారావు

చిత్రసమీక్ష

గిద్దలూరు గోపాలరావు

"పేకాట పాపారావు" అని పేరు గాంచిన పాపారావుకు పేకాట మీద ఎక్కడ లేని మోజని ఒకరు చెప్పాల్సిన అవసరం లేకుండానే అర్థమై పోతున్నది. మనం అనుకున్నట్లే పాపారావుకు (రాజేంద్ర ప్రసాద్) పేకాట పిచ్చి ఎక్కువ. ఆ మక్కువతో రేయింబవళ్లు పేకాట ఆడుతుంటాడు. పేకాట వ్యసనం మీద అనాది నుంచి ఒక నానుడి వుంది! "మీ అమ్మ చనిపోయిందయ్యా" అని పేకాటలో మునిగున్న ఒకతనికి చెప్తే, పాడి గట్టి శవాన్ని కాటికి కదిలించండి నేను వచ్చి దారిలో కలుసుకుంటాననే ఆ ప్రబుద్ధుడు చెప్పాడట" అదే బాపతు ఈ పాపారావు కూడా. తన జీవితాన్ని పేకాట వ్యసనానికి అంకితం చేసి తన పెళ్లి విషయమే పట్టించు కోడు పాపారావు. పెళ్లి ఈడు దాటిపోతూ వుండటంతో నాయనమ్మ (నిర్మలమ్మ) పోరు పెట్టి పెళ్లి చేసుకునేందుకు ఒప్పిస్తుంది. అటిన్ రాణి వంటి పిల్లను పెళ్లి చేసుకొని వారం రోజుల్లో ఇంటికి తిరిగొస్తానని నాయనమ్మకు చెప్పి పెళ్లి కూతురు కోసం అన్వేషణ సాగిస్తాడు. నకిలీ పెళ్ళిళ్ళ పేరుతో ఒక యువకుడు అనేక పిల్లల్ని మోసగిస్తున్నాడని తెలిసి ఆ మోసగాణ్ణి పట్టు కునేందుకు ఉమ (ఖుష్బూ) అనే పోలీస్ అధికారిణి మఫ్టీలో తిరుగుతుంటుంది. ఆ మోసగాడు పాపారావేనని భావించి అతణ్ని వెంటాడుతుంది. కాని అసలు మోసగాడు శివాజీ (శివాజీరాజా) అని తెలటంతో అతన్ని పట్టుకుంటుంది. మఫ్టీలో వున్న ఉమ, పాపారావును ప్రేమిస్తుంది. ఇద్దరూ పెళ్ళి చేసుకుంటారు. కాని ఉమ పోలీస్ అధికారిణి అని పాపారావుకు తెలియదు. పాపారావు, పేకాట వ్యసన పరుడని ఉమకు తెలియదు. శోభనం రోజు రాత్రి శోభనం గదికి రాకుండా పేకాటలో మునిగి [illegible] పోలీస్ రెయిడ్స్‌లో పేకాట ఆడుతున్న పాపారావు పోలీస్ దుస్తుల్లో వున్న ఉమకు పట్టు బడతాడు. అప్పుడు తెలుస్తుంది ఒకరి బండారం మరొకరికి. నాకు భార్య కంటే పేకాట ముఖ్యమని భీష్మించు కుంటాడు పాపారావు. "ఒక్క నెల భర్తగా నువ్వు నన్ను ముట్టుకోకుండా వుండ గలిగితే ఆ

కొరవ 11 పేజీలో

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జొన్నలగడ్డవారి వీధి, నెల్లూరు - 1.

YEZDI - SOLO - MOTOR CYCLE 1982 MODEL

అమ్మబడును

మా బ్యాంకు ఆవరణలోనున్న యిజ్డీ మోటారు సైకిల్ ఫున్నదున్నట్లు టెండర్ల ద్వారా అమ్మబడును. రూ. 500/- ధరావత్తు 8.10.94 తేది లోపల చెల్లించి సీల్డు టెండర్లు గొలిపెట్టె వేయవలెను. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరిచి హెచ్చు పాటదారుకు అమ్మబడును. గొలిపెట్లలో దేనినైనా గాని అన్నింటిని గాని తిరస్కరించుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. ఇతర వివరములు బ్యాంకు పనివేళలలో తెలుసుకొన వచ్చును.

-మేనేజరు

గూడూరు డి.ము. కోర్టులో

O.S. No. 33/93

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
పొదలకూరు -వాది

Vs

షేక్ బేబి, W/o. కాలేషా దాచూరు గ్రామం, కలువాయి (మండలం) నెల్లూరు (జిల్లా)

నోటీసు

బాకీ రాబట్టు నిమిత్తం వాది నీ మీద పై నంబరు దావా దాఖలు చేసియున్నందున మీరు 26.9.94 తేదిన పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకొని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

వాయిదా సి. పరాంకుశరావు
26.9.94 వాది యొక్క న్యాయవాది

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో

AS 87 / 93

1. యం. దేవకి అమ్మాళ్ వగైరాలు -అప్పిలెంట్లు

Vs

1. ఆలందూరు సుబ్రహ్మణ్యం వగైరాలు -రెస్పాండెంట్లు

To

1. పురుశువాకం సుబ్రమణ్యాచారి
2. కావేరిపాకం నాగరత్నమ్మ
3. మహంకాళి, శంకరాచారి

19/141, కృష్ణమందిరం వీధి, కామాటి వీధి, నెల్లూరు
-4 నుండి 6 రెస్పాండెంట్లు

పై నంబరు అప్పీలులో 4 నుండి 6 రెస్పాండెంట్లు అయిన మీకు తెలియ జేయడమేమనగా, పై నంబరు అప్పీలు మా నోటీసు నిమిత్తం 19.10.94 తేదికి వాయిదా వేసియున్నది. కాన ఆ రోజు మీరు పై కోర్టు నందు స్వయముగాని, వకీలు ద్వారా గాని, పూదయం 10 గంటలకు హాజరు కావలెను. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీ చే[illegible]దరు.

కె.వి. రమణయ్య,
అప్పిలెంట్ల అడ్వొకేట్

జనవాణి

3 పేజీ కొడవ

విషయంలో ఎటువంటి ప్రచారం చేస్తుంటాయో అందరికీ తెలిసిందే! కాబట్టి ప్రజా సంక్షేమం కాంక్షించే నాయకులు, మేధావు లందరూ కలసి ఈ ప్రతిపాదనను వ్యతిరేకించాలి.

నెల్లూరు -వి. వెంకటేశ్వర్లు

న్యాయవ్యవస్థకు తీరని కళంకం

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ప్రభుత్వం స్వయంగా ప్రకటించిన బంద్ సందర్భంగా అలహాబాద్ హై కోర్టు ఆవరణలో జరిగిన దౌర్జన్యకర సంఘటనలు న్యాయ వ్యవస్థ ఒక్కటే పట్ల తీరని కళంకంగా నిలచి పోతాయి. రాజ్యాంగ పరంగా నడుస్తున్న వ్యవస్థలలో కొంత మేరకు సజీవంగా వున్న వ్యవస్థ న్యాయ వ్యవస్థ! రాజకీయ నాయకులకు తరచూ వాతలు పెట్టే న్యాయ స్థానాలంటే భయం, భక్తి కంటే ద్వేషమే మెండు. సరియైన అవకాశం కోసం ఎదురు చూస్తూ, ఈ ఎదురు దాడి జరిపారు. ప్రధాన న్యాయమూర్తి కళ్ల ఎదుట న్యాయవాదులను చితక బాదారంటే ఏమనాలి? సుప్రీం కోర్టు ఈ విషయంలో సకాలంలో సరియైన రీతిలోనే స్పందించింది. సిబిఐ డైరక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని పంపి విచారణ జరిపి వారంలో నివేదిక సమర్పించమనడం సహేతుకం. నివేదిక ద్వారా రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ భగ్నమైనట్లు సుప్రీం కోర్టు భావిస్తే తప్పకుండా అక్కడి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. లేకుంటే ఇప్పటికే కళ్లు లేని కబోదియైన న్యాయవ్యవస్థను వివస్త్రతో పాటు వికలాంగు రాలిని చేసి ఆడుకొంటారు - మన ప్రజా నాయకులు!

సిద్ధిపురం -కె.ఎస్. ఆంజనేయులు

దుస్థితిలో సూళ్లూరుపేట గ్రంథాలయం

సూళ్లూరుపేట మేజర్ పంచాయితీలోని 30 వేలకు పైబడిన జనాభాకు శ్రీహరి కోటలోని వుద్యోగుల కాలనీలు జత కలవడంతో మరింత ప్రాముఖ్యత పెరిగింది. ఇక్కడ 1954 లో జిల్లా గ్రంథాలయ సంస్థ తన శాఖా గ్రంథాలయాన్ని స్థాపించింది. ఆ రోజుల్లో 15 వేల మంది మాత్రమే వు[illegible]వారు. జనాభాతో పాటు విద్యా ఎంతులు ఎక్కువైనా గ్రంథాలయం 40 ఏళ్లుగా ఎదుగూ బొదుగూ లేకుండా వుంది. చాలీ చాలని రెండు ఇరుకు గదుల్లో ఎప్పుడూ కిట కిట లా[illegible]ంటుంది. వర్షాకాలంలో పరిస్థితి వర్ణించలేము. ఇంటి పన్నుతో కలిపి వసూలు చేసే గ్రంథాలయపు పన్ను జిల్లా గ్రంథాలయశాఖాధికారులు జమ చేసుకోవడం తప్ప పుస్తకాల సరఫరాలో పెద్ద ఆసక్తి కనపర్[illegible]తం లేదు. నాయకులకు ఈ గ్రంథా[illegible]యం విషయం అసలు పట్టదనే చెప్[illegible]

-కాళహస్తి సుబ్రహ్మ[illegible]ం
సూళ్లూరుపే[illegible]

క్రాఫ్ట్ టీచర్ల పోస్టులు భర్తీ చేయండి.

ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసిన ఉపాధ్యాయ నియామకాల్లో క్రాఫ్ట్, పి.ఇ.టి. టీచర్లకు మొండి చెయ్యి చూపారు. చివరన నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించి ఆ పని చెయ్యలేదు. దీని కోసం ఎదురు చూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలింది. మొదటి నుండి వృత్తి విద్యా కోర్సుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. ఆ వైఖరి మాని ఇకనైనా ఈ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించు కోవాలి.

సంగం -పోట్ల శ్రీహరి

ఘనత వహించిన గూడూరు సినిమా హాళ్లు

ఇటీవల సినిమా హాళ్లలో టిక్కెట్ల రేట్లు పెంచారు. అధ్వాన్నపు తెలుగు సినిమాలను కుటుంబ సమేతంగా చూసే బదులు స్టార్, జీ టివిల్లో ప్రోగ్రాంలు చూడడం బెటరు. అందులో ఘనత వహించిన గూడూరు సినిమా హాళ్ల గూర్చి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. ఏ థియేటరు చూసిన ఏమున్నది గర్వ కారణమని, అపరి శుభ్రతలో పోటీ పడుతుంటాయి. సినిమా మొదలయ్యాక నాన్ ఏసి హాళ్లలో ఫ్యాన్లు, ఎసి హాళ్లలో ఎసి నిలిపి వేస్తారు. ఇక ఊపిరాడక చెమటలతో తడిసి ముద్దవ్వాలి ప్రేక్షకులు. సీట్లు చినిగి స్ప్రింగులు గుచ్చుకుంటూ, నల్లులు కరుస్తూ ప్రత్యక్ష నరకాన్ని గుర్తుకు తెస్తుంటాయి. కొత్త ఆర్డీవో గారు ఏదో ఒక సినిమాకు ఒకసారి వెళ్లి వస్తే గాని ప్రజలు పడే బాధ స్వయంగా తెలిసి రాదు.

గూడూరు -ఎల్.వి. సుబ్బయ్య

పండుగ పబ్బాలలో యువత హుషారు

వెనుకటికి ఒక కవిగారు చెప్పినట్లు "తెలుగు నాట భక్తి రసం తెప్పలుగా పారుతుంది; డ్రైనేజి స్కీం లేక డేంజరుగా మారుతోంది" అన్నట్లు నేటి యువతరంలో పనీ పాట చేయాలన్న ఆసక్తి కన్నా, పండుగలు, పబ్బాల పేర భక్తిరసం పొంగి పొర్లుతున్నది. వినాయక చవితి, దసరా పండుగలు వస్తున్నాయంటే చాలు మూతి మీద మీసాలు మొలవని ముఠాలు చందాల పేరిట వీధుల్లో తిరగడం ఎక్కువైంది. చందా లివ్వని వారి పై దౌర్జన్యం చేయడం తంతుగా మారి వుంది. వసూలు చేసిన డబ్బులు చాలా వరకు ఖుషీ నిషాల జల్సాకు ఖర్చు పెడుతున్నారు. యువత ఈ విధంగా పెడ త్రోవ పట్టి [illegible] ఒక్కరూ పట్టిం[illegible] కోవడం లేదు. నాయకులైతే ఏదో ఒక సెంటర్‌ను ఎంచుకొని [illegible]లకు సిద్ధమై పోవడం మరీ బాధాకరమైన అంశం. ఈ చందాల బెడదతో మధ్య తరగతీయులు విసిగి వేసి పోతున్నారు.

కోవూరు -బి. వెంకట సుబ్బయ్య

కులాల వారీ విభజన తప్పదా?

దేశంలో కులాల పట్టుదల తీవ్రమై పోయింది. ఎవరికి వారు వారి వారి సంఖ్యను ప్రకటించు కొంటూ నిష్పత్తులను బట్టి ప్రాతినిధ్యం కావాలని కోరుతున్నారు. ఇటీవల ఎక్కువైన సమావేశాల వల్ల సుహృద్భావ సంబంధాలు తెగి పోతున్నాయి. రాజ్యాంగంలో స్పష్టం చేసిన రిజర్వేషన్ల నియమ నిబంధనలను కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కేసి విభజనలను ఎగదోస్తున్నాయి. ఈ విధానాలు మరికొన్ని రోజులు సాగితే కుల పోరాటాలు ఎక్కువై పోయి ఆందోళనకర పరిస్థితులు తలెత్తే అవకాశాలు మెండుగా వున్నాయి. ఓట్ల దృష్టితోనే ఆలోచించక సమాజ అభివృద్ధి దృక్పథంలో కూడా ప్రభుత్వాలు, పార్టీలు ఆలోచించాలి.

నెల్లూరు -పి. శ్రీనివాస్

ఫిరాయింపులు

(మొదటి పేజీ కొరవ)

కరణం కాంగి ప్రవేశాన్ని కాంగ్రెస్‌లో వున్న రెడ్డి ఎమ్మెల్యేలు మనసారా ఆహ్వానిస్తుండగా, కమ్మ నాయకులైన గరటయ్య, గొట్టిపాటి హనుమంత రావు వంటి వారు తీవ్రంగా వ్యతిరేకిస్తుండటంతో ప్రకాశం రాజకీయాలు కొత్త మలుపు తిరిగేట్లున్నాయి. బలరామ్ వదిలి వెళ్లడంతో తెలుగుదేశానికి ఆ జిల్లాలో పెద్ద దెబ్బ తగిలి నట్లయింది.

రఘుమా రెడ్డి దేశానికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో దూకటంతో నల్గొండ జిల్లా రాజకీయాల్లో కలకలం మొదలైంది. రఘుమా రెడ్డికి జిల్లాలో మంచి పేరుంది. కాని వదిన (లక్ష్మిపార్వతి) గారి దృష్టిలో ఆయన అవినీతి పరుడయ్యారు. బంజారా హిల్స్‌లో రఘుమా రెడ్డి కడుతున్న ఇంటి తాలూకు లెక్కలు చెప్పమని వదిన గారు నిలక్షీయడంతో ఆత్మ గౌరవం దెబ్బ తిని ఆయన కాంగి ప్రవేశం చేశారు. అయితే కాంగిలో ఆయనకు పార్టీ టిక్కెట్టు ఇవ్వడం పై స్థానిక కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రఘుమా రెడ్డి లేని లోటు దేశం శిబిరంలో కొట్టొచ్చినట్లు కనబడుతోంది. పెద్దల్లుడి గ్రూపుకు చెందిన రఘుమ కాంగికి వెళ్లడంతో చిన్నల్లుడి గ్రూపుకు చెందిన మాజీ హోం మంత్రి మాధవ రెడ్డికి ఆ జిల్లాలో లైన్ క్లియర్ అయింది.

తూర్పు గోదావరి జిల్లా మాజీ మంత్రి ఇంతకు ముందే దేశం గీత దాటి కాంగిలో చేరారు. కాగా కర్నూలు జిల్లా ఎమ్మెల్యే బుడ్డా వెంగళ రెడ్డి ముఖ్యమంత్రిని వ్యతిరేకించి దేశం గూటిలో చేరారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి రాజశేఖర రెడ్డి కూడా తెలుగు దేశానికి వెళ్లారు. [illegible] జిల్లా మాజీ మంత్రి కె.ఇ. కృష్ణమూర్తి కూడా ఊగిసలాటలో వున్నారు. ముఖ్యమంత్రితో సరిపడక ఆయన తెలుగు దేశానికి ప్రయాణం కట్టారు. అయితే కాంగి అధిష్టానం జోక్యంతో బ్రేకు పడింది. ఇలా [illegible] గుంటూరు జిల్లాకు చెందిన [illegible] తెలుగు దేశం పార్టీ [illegible] ప్రసాద [illegible] కాంగి వైపుకు మొగ్గు చూపుతున్నట్లు వార్తలొస్తున్నాయి. కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా వుండి కాంగిని వదిలి వెళ్లిన జమునా రమణా రావు తెలుగుదేశం తలుపు తడ్తోంది. రామారావుని, తెలుగు దేశంను తిట్టిన తిట్టు తిట్టకుండా నానా ఆగం చేసిన జమునను పార్టీలోకి చేర్చుకునేందుకు రామారావు తహ తహ లాడుతున్నారు. రేపో మాపో జమున పసుపు చీర కట్టుకోవడం ఖాయం.

తెలుగుదేశం పార్టీలో "అభద్రతా భావం" ఎక్కువ కావడం, లక్ష్మిపార్వతి ప్రమేయం మితి మీరడంతో అటు నుంచి కాంగ్రెస్‌కు వలస రావడానికి మరి కొందరు ఎమ్మెల్యేలు మొగ్గు చూపుతున్నారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం వారిని ఆకర్షించడంలో విఫల మవుతున్నది.

సూత్రధారి పి.వి.

దేశం నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించే వారిని ప్రధాని శ్రీ పి.వి. నరసింహ రావు ప్రోత్సహిస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌లో చేరాలనుకునే వారంతా ఢిల్లీ విమానం ఎక్కి నేరుగా పి.వి.తో మంతనాలు చేస్తున్నారు. పి.వి. కూడా ఫిరాయింపు దార్లకు స్పష్టమైన హామీలు ఇచ్చి కాంగ్రెస్ తీర్థం అందిస్తున్నారు. పరిస్థితి ఇదే మాదిరిగా కొనసాగితే దేశం దివాళా తీస్తుందన్న భయ[illegible] ఎన్టీఆర్ ఇటీవలనే పి.వి. [illegible] ధ్వజమెత్తారు. గతంలో దేశం ఎంపిలను చీల్చి కాంగిలో చేర్చుకోవడంతో పాటు ఎమ్మెల్యేల పై కూడా ఫిరాయింపు అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాడని, ప్రధానిగా పి.వి. అనర్హుడని ఎన్టీఆర్ తిట్టి పోస్తున్నాడు.

ఎన్నికల కమిటీకి శ్రీకారం

వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు కేటాయిం చేందుకు వీలుగా రాష్ట్రంలో ఎన్నికల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాని పి.వి. భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రికి, మాజీ ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డిని పిలుచుకొని మంతనాలు చేస్తున్నాడు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వివిధ వర్గాలను దూరం చేసుకున్న నేపథ్యంలో ఏర్పాటవు తున్న ఎన్నికల కమిటీలో అన్ని గ్రూపులకు ప్రాతినిధ్యం లభించ వచ్చు నని అంటున్నారు. అంటే టిక్కెట్ల కేటాయింపులో ముఖ్యమంత్రి మాటే వేదం కాకుండా ఎన్నికల కమిటీ అడ్డు పడ్తుందన్న మాట. అయితే ఎన్నికల కమిటీ కూడా నామ మాత్రమే నని టిక్కెట్ల వ్యవహారంలో పి.వి. దే తుది నిర్ణయమన్న వాదన కూడా విన్పిస్తోంది.

మజ్జి మరణం

మొదటి పేజీ కొరవ

విసిని కిరీటం కూడా పివి తగిలించిందే. ఆ పదవిలో ఆయన ఎన్నో వివాదా లెదుర్కొన్నారు. ముఖ్యమంత్రితో ఎప్పుడూ పేచీనే! ఆయన్ను మార్పించ డానికి విజయ భాస్కర రెడ్డి చేసిన ప్రయత్నాలు వేటినీ పివి పడనివ్వలేదు. వివాదా స్పదుడైనప్పటికీ తులసీ దాస్ వివాదంబరుడు, విజాయితీ పరుడు.

ఎంత చిత్రమైనది మనదేశం!

-'రసిక్'

ఎంత చిత్రమైనది మన దేశం!
ఎన్నో విరాళల మధ్య, ఎన్నెన్నో అగాధాల మధ్య
ఎదురు చూడ మూల మూలల నుండి
ఎన్నో ఆశాకెరటాలను, ఎన్నెన్నో కీర్తి బావుటాలను
శిఖ్వేత్తున పైకి లేపుతుంది!
ఉన్నత విహాయసంలో ఎగుర వేస్తుంది!

* * *

క్రీడారంగంలో తలెత్తుక విహరించే, క్రీడిని తలపించే
క్రీడాకారులు లేరని నిర్ధారణకు వచ్చినపుడు
మహారాష్ట్రనుండి ఓ గవాస్కరూ, హర్యానానుండి ఓ కపిలూ
మద్రాసునుండి ఓ ఆనందూ, కేరళ నుండి ఓ ఉషా
తారాజువ్వల్లాగా పైకి లేస్తారు
దేశానికి దీపావళి సరదాను పంచిపెడతారు

* * *

నేతి బీరకాయలో నైనా నేతిని వెదకి పట్టుకోవచ్చుగాని
'నిగమశర్మ' లో నైనా నీతిని గాలంవేసి పైకి లాగవచ్చుగాని
ప్రజాస్వామ్యానికి గుండె వంటిదైన ఎన్నికల తంతులో
ఆవగింజంత అసలు నిసలు ధర్మాన్ని చూడ లేమన్న దశలో
పుట్టుకొని వస్తాడు భల్లూకపు పట్టుదలతో
ఖరాలైన గోడలకు వెల్లవేస్తూ ఒక శేషన్!

* * *

'పొలతులకు పోలీసు ఉద్యోగాలా?' అని వెక్కిరించే సంఘంలో
పోలీసాఫీసర్లకు తలమానికమై
జైల్లో మ్రగ్గుతున్న బందీల పాలిట ఆశాదీపమై
నిర్భయంగా, నిర్మయంగా, నిజాయితీగా కర్తవ్యాన్ని
నిర్వహించే ఒక కిరణబేడీ జన్మించి హిమాద్రిలా భాసిస్తుంది.

* * *

'ముగురాడు వారమైతిమి, పగపేటికి జలక మాడ వచ్చిన చేటన్'
అన్న నర్మోక్తితో మగని కళ్లు తెరిపించిన ఖడ్గతిక్కన భార్య
వారసత్వమందిపుచ్చుకొని, భద్రకాళికలుగా రూపొంది
సారా బానిసలుగా మారి, సంసారాలను నిస్సారంగావిస్తున్న
మగమారాజుల మత్తు వదల గొట్టి
సారా విక్రేతల, వారి కాపుకాచే ప్రభువుల
గూబలు గుయ్యిమనిపించి, బ్రతుకులు బాగుజేసుకొన్న
వీర మహిళాలోకం పురుడు పోసుకుంటుంది "దూబగుంట"
మట్టినుండి

* * *

"అందంతో 'పందెం వేస్తా, అందరినీ ఓడిస్తా" అంటూ
అలనాటి వెండి తెర వినిపించిన పాటను నేను నిజం చేస్తానంటూ
తన అందచందాలతో, తన సమయస్ఫూర్తితో
తన తెలివి తేటలతో, ఛప్పన్నదేశాల సుందరాంగులనూ
అప్పలమ్మలుగా జేసేసి, "విశ్వసుందరి" కిరీటాన్ని
అప్పనంగా అలంకరింప జేసుకొని వెలిగి పోతుంది ఓ సుస్మితాసేన్
తన విజయంతో తన దేశాన్ని సస్మితం జేస్తూ!

* * *

ఎంత విచిత్రమైనది మన దేశం!
ఎంతటి విభ్రమం విరజిమ్మగలదు
అకస్మాత్తుగా, అనుకోకుండా!

* * *

సినిమా

(తొమ్మిదవ పేజీ కొరవ)

పరిశ్రమను నిర్బంధాలకు గురి చేస్తున్నారు. ఇందుకు నిరసనగా నా చిత్రం మొదటి షెడ్యూల్‌ను మూడు నాలుగు లక్షలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో చేసినా తిరిగి, మద్రాసుకు రావడం జరిగింది. గుడ్ బై టు హైదరాబాద్!" అన్నారు దేవి వరప్రసాద్.

"లింగబాబు లవ్ పార్టీ"

కొందరు దర్శకులు రూపొందించే చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవుతున్నా వాళ్ల వెంటే కొందరు నిర్మాతలు పడడంలో ఏదో మాయ వుంది అనుకోవడం సినిమా రంగంలో సహజం. అదృష్టవంతుడైన ఆ దర్శకుడు వంశీ. ఈయన దర్శకత్వం వహించిన "నీకు 16 నాకు 18" చిత్రం అడ్రస్ లేకుండా పోయింది. "ప్రేమ అండ్ కో" చిత్రం విడుదలకు ఎన్నో విఘ్నాలు. అయినా ఈయనతో "లింగబాబు లవ్ పార్టీ" ఓ కొత్త చిత్రానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. రాజేంద్ర ప్రసాద్ సరసన రాజశ్రీ అనే కొత్త నటి పరిచయం గావింప బడుతుందట.

ముద్దుతో ప్రారంభోత్సవం!

హీరోయిన్ ఇంద్రజను ఏడ్పించడానికి హీరో సుమన్ సౌందర్యను ముద్దు పెట్టుకునే తొలి షాట్ తేజస్విని ప్రొడక్షన్స్ చిత్రానికి చిత్రీకరించ బడింది.

పోలీసాఫీసర్లే ప్రభుత్వ టేకు అమ్ముకొంటున్నారు!

కంచే చేను మేసిన చందాన రాపూరులోని వివిధ ప్రభుత్వ కార్యాలయ నిర్మాణాలకు ఉపయోగించి వున్న టేకు మటు మాయమై పోతున్నది. పాత తాలూకా కేంద్రమైన రాపూరులో బ్రిటీష్ కాలం నుండే పలు శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలున్నాయి. ఆనాటి కార్యాలయ నిర్మాణాలలో పై కప్పుల దంతులు, కిటికీలు, ద్వారబంధాలకు రంగూన్ టేకును వాడేవారు. స్వాతంత్ర్యం వచ్చాక ఆ భవనాల్లోనే ట్రెజరీ, రెవిన్యూ, పోలీస్ స్టేషన్, హాస్పటల్, సబ్ రిజిష్ట్రార్ ఆఫీసు, ఎస్.ఐ. బంగ్లా, పోస్ట్ మాస్టర్ క్వార్టర్ తదితరాలు ఏర్పడినాయి. లక్షల ఖరీదు చేసే టేకు పలు దిక్కులా కనబడు తుండడం చూసిన అధికారుల మనసుల్లో దుర్బుద్ధి పుట్టింది. ఒక్కొక్క వస్తువూ మాయమై పోతున్నది. అడిగే వారు లేక పోవడంతో భవనాలకు సంబంధించిన మొత్తం టేకు స్వాహా చేసే ధైర్యం

జిల్లావార్తలు

(రెండవ పేజీ కొరవ)

ఇటీవల అధికారులకు వచ్చేసింది. సబ్ ఇన్స్‌పెక్టర్ క్వార్టర్ శిథిలావస్థకు చేరి కూలి పోవడంతో ఆ భవనానికి వాడి వుండిన లక్షల రూపాయల విలువ చేసే రంగూన్ టేకును మాయం చేసేశారు. అదే విధంగా రాపూరు, అగ్రహారం మధ్యలో వున్న పోస్టుమాస్టర్ భవనం, రెవిన్యూ శాఖకు సంబంధించి కూలిపోయిన వంట గది టేకు జాడ తెలియడం లేదు. ఆర్ అండ్ బి, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికార్ల నడిగితే ఎవరికీ ఏమీ తెలియనట్లు సమాధాన మిస్తున్నారు. పోలీస్ క్వార్టర్ టేకును మాత్రం ఒక పోలీస్ అధికారి వేలం వేసినట్లు అందరితో చెప్పి, గుట్టు చప్పుడు కాకుండా తాను కొత్తగా కట్టిన స్వంత భవనానికి వాడుకొన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పోస్టుమాస్టర్ గది టేకును కూడా తరలించు కొని వెళ్లారంటే అధికార్ల కక్కుర్తిని వర్ణించలేము. జిల్లా కలెక్టర్ ఈ టేకు స్వాహాను చిన్న విషయమని త్రోసి వేయక, ఎవరో ఒక అధికారి చేత విచారణ జరిపిస్తే అసలు దొంగలు బయట పడుతారు. అంత వరకు అంతా గప్‌చుప్?

మూగజీవులవేటమాన్పించండి

రాపూరు మండలంలోని కొండ క్రింద గ్రామాల ప్రజల బ్రతుకు జీవనమైన వేట మూగ జీవుల పాలిట శాపమయ్యింది. అటవీ శాఖ సిబ్బంది కూడా తమ అవసరాలు, ఆనంద నిమిత్తం వారినే ప్రోత్సహిస్తుండే సరికి వేటను వ్యాపారంగా మార్చుకొన్నారు. గతంలో కొండ క్రింద గ్రామాల్లోని కొన్ని తెగల వాళ్లు కుందేళ్లు, అడవి కోళ్లు, దుప్పిలు, కణితలను వేటాడి సమీప గ్రామాల్లో వాటి మాంసం అమ్మి సొమ్ము చేసుకునే వారు. ఈ వేటను అరికట్ట వలసిన అటవీ శాఖాధికార్లు సైతం మాంసాన్ని, చర్మాలను తమకూ తెచ్చివ్వమని వేటగాళ్లను ప్రోత్సహించడంతో వారిని అడ్డుకొనే వారు లేకపోయారు. దీంతో కొంత మంది అడవుల్లో అరుదుగా కనిపించే చిరుత పులులను కూడా చంపి వాటి చర్మాన్ని తీసి కడప, చిత్తూరు జిల్లాలలో అతి తక్కువ ధరకు అమ్ముకొంటున్నారు. చర్మాలు కొన్న వారు వీటిని స్మగ్లింగ్ చేస్తూ వేలకు వేలు సంపాదిస్తున్నారు. ఇకనైనా వేటగాళ్ల జీవన విధానాన్ని మార్చి మూగజీవులు అంతరించి పోకుండా కాపాడ వలసిన బాధ్యత అటవీ శాఖాధికారుల మీద వుంది.

శ్లాబ్ వేస్తే గోడలు పడిపోతాయి

అధికారుల ఉదాసీన వైఖరి వల్ల మూడేళ్లుగా మూలన పడి వున్న పథకమిది. మర్రిపాడు మండలం దిజ్జంపల్లి గ్రామంలో అంగన్‌వాడి కేంద్రం భవన నిర్మాణానికి నిధులు మంజూరై మూడేళ్లయ్యింది. కాంట్రాక్టర్ పని ప్రారంభించి గోడల వరకు అత్యంత అధ్వాన్నంగా పూర్తి చేసి వూరుకొన్నాడు. భవనానికి శ్లాబ్ చేయించి పని పూర్తి చేయించాలన్న బాధ్యతను అధికారులు, నాయకులు విస్మరించారు. దీని వల్ల అంగన్‌వాడి కార్యకర్తలు, పిల్లలకు గ్రామంలో సరైన వసతి లేక పడరానిపాట్లు పడుతున్నారు. రెండేళ్ల క్రితం కట్టిన గోడలు తోస్తే పడిపోయేట్లున్నాయి. సంబంధిత శాఖాధికారులు ఈ పని వివరాలను పరిశీలించి భవనాన్ని పూర్తి చేయించ వలసి వుంది.

రోగులకు పండ్లు, పాలు పంపిణీ

సినీ నటుడు అక్కినేని నాగేశ్వర రావు 72 వ జన్మదినోత్సవాన్ని వాకాడులోని ఆయన అభిమాన సంఘం వారు జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో అభిమాన సంఘం అధ్యక్షులు శ్రీమన్నారాయణ, డాక్టర్లు సుందర రావు, దినకర్, సందాని భాషా, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో మరో నేత్రదానం

గూడూరులో 26 వ నేత్రదానం జరిగింది. 21 తేదీ మరణించిన నరసింగ రావు పేట నివాసి దూది శేషయ్య భార్య చెంగమ్మ (67) మరణించారు. మృతురాలి తమ్ముడు శివరామయ్య అభ్యర్థన మేరకు డాక్టర్ సి.ఆర్. రెడ్డి, నేత్ర వైద్యులు డాక్టర్ నరసింహాలు ఆమె నేత్రాలను సేకరించారు. వాటిని వెంటనే మద్రాస్‌లోని శంకర నేత్రాలయంకు పంపినట్లు గూడూరు నేత్రదాతల సంస్థ సభ్యుడు పి.వి. ప్రభాకర రావు తెలియజేశారు.

చిత్రసమీక్ష

(తొమ్మిదవ పేజీ కొరవ)

తర్వాత నాతో కాపురం చెయ్యకుండా నీ పేకాట నువ్వు ఆడుకోవచ్చని" పందెం వేస్తుంది. ఈలోగా తన చెల్లెలు కాపురం చక్క దిద్దేందుకు డబ్బుకోసం తన భార్య దాచుకున్న డబ్బు దొంగలించి, వస్తువులు కుదువ బెట్టి పేకాట ఆడుతాడు. క్లబ్బు యజమాని గుండయ్య కుట్ర మూలంగా అంతా పోగొట్టు కుంటాడు. శివాజీ హత్య కేసులో ఇరుక్కుంటాడు. చివరన అన్ని చిక్కులు వదిలి పేకాట వ్యసనమూ వదలి తన భార్యతో హాయిగా వుంటాడు.

పేకాట వ్యసనం ఎంత బలమైందో ఈ వ్యసనానికి బానిసలైన వారు ఎన్ని అవస్థలకు గురవుతారో ఈ చిత్రం చక్కగా చెప్పింది. పేకాట జోలికి పోవద్దని జనాన్ని హెచ్చరిస్తుంది. జనార్ధన మహర్షి, యం.ఎస్. నారాయణ వ్రాసిన కథలో సత్తాలేక పోయినా దర్శకుడు వై. నాగేశ్వర రావు పాత్రలను నడిపించడంలోను సన్నివేశాలను కల్పించడంలోనూ హాస్య ధోరణి ననుసరించి ప్రేక్షకులకు మంచి వినోదం అందించాడు. "ఒక్క వెల నన్ను ముట్టుకోకుండా కాపురం చెయ్యి చూద్దాం" అని పందెం విసిరిన ఉమ, పాపారావును ఏదో విధంగా ఆకర్షించి పందెంలో ఓడించాలని వెలి బుచ్చే విరహాలు, వయ్యారాలు ఈ చిత్రానికి మోతాదు మించిన ఆకర్షణ. ఇవి చూసిన కుర్రకారు నరాలు జివ్వు మంటాయి.

పాపారావు పాత్రలో రాజేంద్ర ప్రసాద్ చాలా చలాకీగా, చిలిపిగా నటించాడు. ఖుష్బూ చిత్ర విచిత్రమైన ఒంపులూ సొంపులతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. నిర్మలమ్మ గంభీరంగా నటించింది. తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, ఆలీ, చిడతల అప్పారావు, హనుమంత రావు వగైరాలు చక్కగా నటించారు.

తనికెళ్ల భరణి మాటలు, [illegible] రాజ్‌కోటి సంగీతంలో మధురంగా వున్నాయి.



శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానము

మూలాపేట - నెల్లూరు. ఫోన్ నెం - 29897

బహిరంగ వేలము

3 ఎకరాల 94 సెంట్ల మాగాణి భూమిని బహిరంగ వేలములో విక్రయించుటను గురించి:

హైదరాబాద్, ఎండోమెంట్స్ డిపార్టుమెంటు కమీషనరు గారి ఆర్డరు నం. యం. 2/34098/93-1 27-5-1994 తేది ప్రకారము, నెల్లూరు జిల్లా, నెల్లూరు పట్టణము, మూలాపేటలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి తాలూకు నెల్లూరు టౌన్ చింతారెడ్డిపాలెం పోవు దారిలో మున్సిపల్ వాటర్ ట్యాంక్ వద్దనున్న ఈ క్రింద షెడ్యూలులో తెలిపినట్టి ఎ3-94 సెంట్ల మాగాణి భూమిని గోకులము, గోవర్ధనము అనే పేర్లతో పిలువబడే ప్లాటు నెం. 1 మరియు ప్లాట్ నెం. 2లో నున్న ఎ1-97 సెంట్లు మరియు ఎ1-97 సెంట్ల విస్తీర్ణము గల భూమిని 25.9.1994 తేది ఉదయం 10.00 గంటలకు గుంటూరు ఎండోమెంట్సు డిపార్టుమెంటు డిప్యూటీ కమీషనరుగారి సమక్షములో సదరు ప్లాట్లువుండు ప్రదేశములో పై దేవస్థానము మేనేజింగ్ ట్రస్టీ గారిచే టెండర్ కమ్ బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

సీలువేయబడిన టెండర్లు ప్రకటన ద్వారా పిలుచుటకు నిర్దేశించిన షరతులు

1. బహిరంగ వేలము పాటలో పాల్గొనదలచిన వ్యక్తులు ఒక్కొక్క ప్లాటుకు వారి ఆఫరుతో పాటు రూ. 3,00,000/- (అక్షరములా మూడు లక్షల రూపాయలు) ధరావత్తు క్రింద డిమాండు డ్రాఫ్టు రూపముగా తీసుకొని సీలు వేయబడిన టెండరును బహిరంగ వేలము పాటకు ముందుగా స్వయంగా లేదా రిజిష్టర్డు పోస్టు ద్వారా మేనేజింగ్ ధర్మకర్త వారికి అందజేయవలెను. (డిమాండ్ డ్రాఫ్ట్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం, మూలాపేట, నెల్లూరు వారి పేర తీసుకొనవలెను).
2. బహిరంగవేలము పాట ప్రారంభించే ముందు హాజరైన టెండరు దార్ల సమక్షములో వేలము పర్యవేక్షణ అధికారి గారిచే అందిన టెండర్లు తెరువబడును.
3. అట్టి టెండర్లలో అధిక ధరను హెచ్చుపాట (ఇనిషియల్ బిడ్)గా తీసుకొని బహిరంగ వేలము పాట ప్రారంభించబడును.
4. టెండరుదార్లే కాక ఇతరులు కూడా స్థిరాస్థి విక్రయ వేలము పాట షరతులకు లోబడి నిర్ణయించిన రూ. 3,00,000/- లు (అక్షరములా మూడు లక్షల రూపాయలు) ధరావత్తును బహిరంగ వేలము పాటకు ముందు చెల్లించి వేలము పాటలో పాల్గొన వచ్చును.

బహిరంగ వేలము పాట షరతులు

1. ఈ వేలము పాట హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమీషనరు వారి సమక్షములో జరుపబడును.
2. వేలము పాటలో పాల్గొన దలచిన వారు పాటకు ముందుగా ఒక్కొక్క ప్లాటుకు రూ. 3,00,000/- లు (అక్షరములా మూడు లక్షల రూపాయలు) ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనే నిర్ణయము.
3. హెచ్చు పాటదారు ధరావత్తు తప్ప, మిగిలిన వారి ధరావత్తులు పాట దరిమిలా ఇవ్వబడును. పాట దారులకెవిధమైన ఖర్చులు ఇవ్వబడవు.
4. ఈ వేలం పాట దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ హైదరాబాద్ మరియు మేనేజింగ్ ట్రస్టి వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి హెచ్చు పాటదారుని పేరున ఖాయపర్చబడును.
5. పాట అయిన తక్షణమే హెచ్చు పాటదారు తమ పాట మొత్తములో 1/3వ వంతు సొమ్ము దేవస్థానం మేనేజింగ్ ధర్మకర్త వారి వద్ద డిపాజిట్ చేయవలయును. ఆ విధముగా చెల్లించని యెడల పాట మొదట చెల్లించిన ధరావత్తు రొక్కమును అపరాధముగా దేవస్థానం అక్కౌంటునకు జమ కట్టుకొనుటయే కాక, తిరిగి జరుప బడిన వేలములో వచ్చిన నష్టమును మొదటి హెచ్చు పాట దారు వద్ద నుండి 18% వడ్డీతో సహా రాబట్టుకొను అధికారము దేవస్థానం వారికి కలదు.
6. హైదరాబాదు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనరు వారి ఆమోదపు ఉత్తర్వులు తెలియ పరిచిన 15 దినములలో హెచ్చు పాట దారుడు మిగిలిన 2/3వ వంతు పాట సొమ్మును (ధరావత్తు సొమ్ము మినహాయించి) పూర్తిగా చెల్లించి తన స్వంత ఖర్చులతో రిజిష్టరు చేయించుకొన వలెను. ఆ విధముగా చెల్లించని యెడల మొదటి పాట ఆఖరున కట్టిన 1/3వ వంతు పాట సొమ్మును, ధరావత్తు సొమ్మును అపరాధము క్రింద దేవస్థానము అక్కౌంటుకు జమ కట్టు కొనుటయే కాక తిరిగి పాట పెట్ట బడి వేలములో నష్టము వచ్చిన యెడల సదరు నష్టమును 18% వడ్డీతో సహా హెచ్చు పాట దారు వద్ద నుండి రాబట్టుకొనే నిర్ణయం.
7. ఏ కారణముల చేతనైనా పాటను ఆపు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, కారణం తెలుపకయే నిలిపి వేయుటకు గాని మేనేజింగ్ ధర్మకర్త గారికి లేదా పాట నిర్వహించే అధికారి వారికి అధికారము కలదు.
8. హెచ్చు పాటదారుడు వేలమునకు ముందే నిర్దేశించిన స్థిరాస్తిని, పరిమితిని, సరిహద్దులను సరిచూచుకొని పాటలో పాల్గొన వలయును. పాట ఖాయపర్చిన అనంతరము పై విషయములో ఎట్టి తగాదాలు చేసినను దేవస్థానము వారికి సంబంధము లేదు.
9. కమీషనరు దేవాదాయ, ధర్మాదాయ శాఖ హైదరాబాదు వారు స్థిరాస్థి అమ్మకమును తిరస్కరించిన యెడల పాట ఆఖరున హెచ్చు పాటదారుడు చెల్లించిన 1/3వంతు సొమ్ము ధరావత్తుతో సహా తిరిగి చెల్లించ బడును. అట్టి సొమ్ము పై ఏ విధమైన వడ్డీ ఇవ్వబడదు.
10. హెచ్చు పాటదారుడు సబ్ రిజిష్ట్రారు వారు నిర్ణయించిన ధర ప్రకారము స్టాంపు డ్యూటీ వగైరాలు చెల్లించి తన స్వంత ఖర్చులతో పాట భూమిని రిజిష్టరు చేయించుకొను నిర్ణయము.
11. స్థిరాస్థి విక్రయ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే కొనుగోలు చేయబడిన ఆస్తిని హెచ్చు పాటదారునికి స్వాధీనము చేయబడును.
12. మైనరుగాని, ఇన్‌సాల్వెంట్‌గాని పాటలో పాల్గొనరాదు.

షెడ్యూలు

గ్రామము పేరు మండలము మరియు జిల్లా	ప్లాటు పేరు, నెం.	సర్వే నెం.	విస్తీర్ణము	భూమి తరహా
శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము, మూలాపేట, నెల్లూరు.	గోకులం అని పిలువబడే 1వ ప్లాటు	875	ఎ1.97సెం.	మాగాణి
శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము, మూలాపేట, నెల్లూరు.	గోవర్ధనం అని పిలువబడే 2 వ ప్లాటు	875	ఎ1.97సెం.	మాగాణి

వంశపారంపర్యపు ధర్మకర్తలు

ఆనం వివేకానందరెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ

ఆనం చంద్రశేఖరరెడ్డి
మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి

తుమ్మల సుబ్బారెడ్డి
మజ్జిగ చంద్రమౌళి రెడ్డి

కె.వి. నారాయణ, మేనేజరు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at N... Paper Products (India) Ltd.,